




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

సోమవారం 8 జూన్ 2026 | Akshara Rekha Telugu Daily | వెల : 3/- | సంపుటి : 15 | సంచిక : 26 | పేజీలు : 8


# పేదలకు అన్యాయం జరగనివ్వం



- మూసీ కాలుష్యాన్ని వదిలిపెట్టం
- గంగా, యమునా తరహాలోనే మూసీ ప్రక్షాళన
- మెట్రోకు ఎందుకు అనుమతులు రావట్లేదో కిషన్‌రెడ్డి చెప్పాలి
- ఉప్పల్ భగాయత్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి
- మెట్రో విస్తరణను కేంద్రమంత్రే అడ్డుకుంటున్నారని ఆరోపించిన సీఎం
- మంచి పనుల విషయంలో రాజకీయాలు చేయొద్దు
- గ్లోబల్ సిటీ వైపు గ్రేటర్ అడుగులు..

హైదరాబాద్

మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'మా మోదీ నదులను ప్రక్షాళన చేశార'ని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకొంటున్నారని, మూసీ ప్రక్షాళనను మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఉప్పల్ భగాయత్‌లో పర్యటించిన సీఎం రేవంత్?రెడ్డి ఎంఎంసీతో పాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై పలు విమర్శలు గుప్పించారు. కేంద్రమంత్రిగా ఉన్న నేత మెట్రో విస్తరణను దిల్లీలో అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో సగం వడ్లు మాత్రమే కొంటామని కేంద్రం చెబుతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో మొత్తం ధాన్యం కొని, తెలంగాణలో మాత్రం సగం కొంటున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో మొత్తం ధాన్యం ఎందుకు కొనరో చూస్తామన్నారు. కిషన్‌రెడ్డి - మిగతా 3లో



## ప్రపంచంలో భారతీయులకే అతితక్కువ ధరకే వంటగ్యాస్

- వంటగ్యాస్ ధరను పెంచడాన్ని సమర్థించుకున్న కేంద్రం
- అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో చౌకగా లభిస్తుందన్న కేంద్రం
- పశ్చిమాసియా సంక్షోభం వల్ల పెరిగిన ఖర్చుల దృష్ట్యా పెంచినట్లు వెల్లడి

## హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానంటావా

- సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజం
- పేదలను ఊచకోత కోసిన హిట్లర్ లాగే.. రేవంత్‌రెడ్డి ఉన్నారు
- హిట్లర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుంది
- రేవంత్‌రెడ్డి పాపాలకు కాంగ్రెస్ మూల్యం చెల్లించుకుంటుంది
- తెలంగాణ ప్రజలకు ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెబుతూనే ఉండాలి



పెద్దపల్లి

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానని అంటావా... కళ్లు నెత్తికి ఎక్కాయా.. అని ధ్వజమెత్తారు. ఆదివారం పెద్దపల్లి జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు - మిగతా 3లో



## 23 పార్టీలతో ఇండి కూటమి సమావేశం

- ఎన్నికల తర్వాత తొలిసారి!
- 'ఇండియా జన్ బంధన్' పేరుతో దిల్లీలో సమావేశం
- సోమవారం జరిగే కీలక భేటీకి సిద్ధమవుతున్న ఇండి కూటమి
- హాజరు కానున్న 23 రాజకీయ పార్టీలు
- వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్



## రక్షణ, భద్రత, వాణిజ్యంపై ఇండోనేసియాతో విస్తృత చర్చలు

- దిల్లీ వేదికగా ఎనిమిదో భారత్–ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం
- భారత్‌కు వచ్చిన ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో– జైశంకర్‌తో పోటీ
- ఈ మీటింగ్ మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా : సుగియోనో

## నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను

- సీఎంకి కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- తాను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదు
- తన పుట్టుక, చావు రెండు బీజేపీలోనే ఉంటాయి
- తానెంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు
- రేవంత్.. ఆ మొనగాడు ఇంకా పుట్టలేదు: కిషన్‌రెడ్డి



హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అంశం మీద ఎక్కడ చర్చ పెడదామో చెప్పాలని సవాల్ విసిరారు. ఆయన తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని హెచ్చరించారు. పొలిమేరకు రాకుండా తనను అపేటోడు ఇంకా తెలంగాణలో పుట్టలేదని చెప్పుకొచ్చారు. ఆదివారం హైదరాబాద్ బీజేపీ ప్రధాన కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తన పుట్టుక, చావు రెండు బీజేపీలోనే ఉంటాయని తెలిపారు. తానెంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని - మిగతా 3లో



## ఎల్‌పీజీ ధరల పెంపుపై అప్పట్లో రచ్చ చేశారు

- ఇప్పుడెందుకు రోడ్లపైకి రారు?'
- బీజేపీ నేతలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఏ ప్రభుత్వ హయాంలో ఎల్‌పీజీ ధరల పెంపుపై రచ్చ చేసిన బీజేపీ నేతలు
- మరి ఇప్పుడు సిలిండర్లతో రోడ్లపైకి ఎందుకు రావడం లేదని నిలదీసిన కాంగ్రెస్



## దేవుడి శాఖలో బదిలీ.. గోడకు కొట్టిన బంతి!

### పైరవీ చేస్తే చాలు మళ్లీ పాతగుడిలోనే పోస్టు

- అపహాస్యమవుతున్న ప్రభుత్వ సాధారణ బదిలీ తంతు
- వాటిని సరిదిద్దకుండానే కొత్త బదిలీ కసరత్తు మొదలు
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఇతర ఉద్యోగులు

హైదరాబాద్

ఆ అధికారులు యాదగిరిగుట్ట దేవాలయంలో పనిచేస్తున్నారు... సాధారణ బదిలీల్లో భాగంగా వారు వేరే ఆలయాలకు బదిలీ అయ్యారు... కానీ, రెండుమూడు నెలల్లోనే తిరిగి యాదగిరిగుట్ట ఆలయానికి వచ్చేశారు. డిప్యూటేషన్ అనో, పరిపాలనపరమైన సర్దుబాటు అనో వారిని తిరిగి మార్చారు. ఇది ఒక్క యాదగిరిగుట్ట ఆలయానికే పరిమితం కాలేదు. ఇది జరిగి ఏడాదికిపైగా గడుస్తోంది. ఇప్పుడు మళ్లీ సాధారణ బదిలీలకు ప్రభుత్వం అనుమతించటంతో, రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల్లో మళ్లీ బదిలీల కసరత్తు మొదలైంది. కానీ, గతేడాది జరిగిన బదిలీల్లో పైరవీలు చేసుకుని పాత దేవాలయాలకే వచ్చిన వారిని కదిలించకుండా ఇప్పుడు కొత్త బదిలీలకు కసరత్తు చేస్తుండటం వివాదాస్పదమవుతోంది. దేవాదాయ శాఖ వ్యవహారాలపై ప్రభుత్వానికి పట్టులేకపోవటంతో స్థానిక నేతలు, కొందరు అధికారులు చెప్పిందే వేదంగా మారింది. ప్రభుత్వ శాఖల్లో నెలరోజులపాటు సాగిన సాధారణ బదిలీల ప్రక్రియ ముగియటంతో ప్రభుత్వం వారం క్రితం బదిలీలపై నిషేధం విధించింది. కానీ, సరస్వతీ నది అంత్య పుష్కరాల నేపథ్యంలో దేవాదాయ శాఖలో బదిలీలు జరగలేదు. ఇప్పుడు పుష్కరాలు ముగియటంతో సాధారణ బదిలీలు - మిగతా 3లో



## ప్రపంచ పర్యాటక కేంద్రంగా యాదగిరిగుట్ట!

- యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రాన్ని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక–పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు
- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి

# అభివృద్ధి పనులు నాణ్యతతో గడువు లోగా పూర్తి చేయాలి...







**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**రూ. 3.15 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం**

**రూ. 33 కోట్లతో రహదారుల అభివృద్ధి, జాతీయ రహదారుల అనుసంధాన పనులకు భూమిపూజ**

**50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి**

**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ముదిగొండ, జూన్ 07** క్షేత్ర స్థాయిలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో గడువులోగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముదిగొండ మండలంలోని యడవల్లి గ్రామంలో రూ.3.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు, ముదిగొండ మండల కేంద్రంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈఆర్‌వో కార్యాలయ భవనానికి, మండలంలో రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.33 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు రహదారుల అభివృద్ధి పనులకు కూడా ఉప ముఖ్యమంత్రి భూమిపూజ నిర్వహించారు. అనంతరం యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ముదిగొండ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ఉప ముఖ్యమంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా పరిసర గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని, గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు గ్రామ పంచాయతీ భవనం భవనం ఉపయోగపడనుందని తెలిపారు. ప్రజలకు విద్యుత్ సంబంధిత సేవలు మరింత సులభంగా అందించేందుకు ఈఆర్ఓ భవనం దోహదపడనుందని అన్నారు. ముదిగొండ మండలంలో 33 కోట్లతో చేపట్టిన రహదారుల నిర్మాణం పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగు పడటంతో పాటు జాతీయ రహదారులతో అనుసంధానం బలోపేతం కానుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతా ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, , ఇతర స్థానిక ప్రజా సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు ఘన ప్రారంభం



**జగిత్యాల, జూన్ 7: అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలోని ఎల్‌ఎల్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలను ఇండియన్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఢ ఎగ్జామినర్ శ్రీ రచ్చ శ్రీనుబాబు ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన సుమారు 500 మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ రచ్చ శ్రీనుబాబు మాట్లాడుతూ విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కరాటే వంటి యుద్ధకళలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కరాటే ద్వారా క్రమశిక్షణ, ఏకాగ్రత, స్వీయ రక్షణ నైపుణ్యాలు అలవడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కరాటే అసోసియేషన్ చైర్మన్ ఎం. లింగయ్య, జనరల్ సెక్రటరీ ఆర్ముల పవన్, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కరాటే మాస్టర్లు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు. టోర్నమెంట్ నిర్వాహకుడు పరచ ఆకాశ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణకు విశేష స్పందన లభించిందని, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు జగిత్యాల జిల్లాలో క్రీడా చైతన్యాన్ని మరింత పెంపొందించడంతో పాటు యువ క్రీడాకారులకు త

## ఉత్సాహంగా పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్




పోలీసు మరియు ప్రెస్ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ లో పోలీస్ జట్టు ఘన విజయం పోరాడి ఓడిన గార్ల ప్రెస్ టీం క్రికెట్ మ్యాచ్ లో హాఫ్ సెంచరీ సాధించి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన గార్ల ఎస్సై సాయి కుమార్ బ్యాటింగ్,బౌలింగ్ లో రాణించి బౌలింగ్ లో హ్యాట్రిక్ సాధించిన సిఐ రవీందర్ బౌలింగ్ లో మెరిసిన డోర్నకల్ సిఐ చంద్రమౌళి "మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా గార్ల ఎస్సై సాయికుమార్ నిలవగా, బ్యాటింగ్, బౌలింగ్‌లో సమగ్ర ప్రదర్శన చేసిన బయ్యారం సీఐ రవీందర్‌ను మీడియా మిత్రుల ప్రత్యేకంగా అభినందన " గార్ల మండలం మర్రిగూడెం మినీ స్టేడియం లో గార్ల ప్రెస్ మరియు పోలీస్ 2 క్రికెట్ మ్యాచులను నిర్వహించారు .ఆద్యంతం ఆసక్తి గా సాగిన మ్యాచులు హోరాహోరీగా సాగాయి.పోలీస్ జట్టు మెరుగైన ప్రదర్శన ఇచ్చి జరిగిన రెండు మ్యాచుల్లో ఘన విజయం సాధించాయి. గార్ల ప్రెస్ కూడా మ్యాచ్ లో పోటా పోటీగా ఆడి పోరాడి ఓడింది. పోలీస్ మరియు ప్రెస్ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు పోలీస్ మరియు ప్రెస్ శాఖల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేసే ఉద్దేశంతో గార్ల మర్రిగూడెం గ్రౌండ్ నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 107 పరుగులు చేసింది. గార్ల ఎస్సై సాయికుమార్ అద్భుతంగా రాణించి 52 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 108 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ప్రెస్ జట్టు, పోలీస్ బౌలర్ల ధాటికి 87 పరుగులకే ఆల్ అవుట్ అయ్యారు. దీంతో పోలీస్ జట్టు 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. బయ్యారం సీఐ రవీందర్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ "గెలుపోటములు ముఖ్యం కాదు. రెండు శాఖల మధ్య స్నేహం, సమన్వయం పెరగడమే ఈ మ్యాచ్ ముఖ్య ఉద్దేశం" అని అన్నారు.

## లక్ష్మీపురం గురుకుల విద్యాలయ నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి

**విద్యపై పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాల కోసం చేసే పెట్టుబడి**

**లిబోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం**







**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ బోనకల్, జూన్ 07** అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. విద్యాలయ ఆవరణలో కాలినడకన తిరుగుతూ పరిపాలనా భవనం, జూనియర్, సీనియర్ హాస్టళ్లు, తరగతి గదులు, ల్యాబ్ గదుల నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి వ్యయం కాదని, భవిష్యత్ తరాలను శక్తివంతంగా తీర్చిదిద్దే పెట్టుబడి అని అన్నారు. దేశంలోనే అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని ప్రభుత్వ విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు. పనుల పురోగతిపై అధికారులు పరిపాలనా భవనానికి సంబంధించిన బ్లాక్-2, 3, 4 ల్యాబ్ భవనాల జీ ప్లస్ వన్ స్లాబ్ పనులు పూర్తయ్యాయని, బ్లాక్-4 తరగతి గదుల జీ ప్లస్ టూ స్లాబ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సీనియర్ హాస్టళ్లలో ఒక బ్లాక్‌లో గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ పనులుకొనసాగుతుండగా, మూడు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యా యని వివరించారు. జూనియర్ హాస్టళ్లలో రెండు బ్లాక్‌ల నిర్మాణ పనులు పూర్తికాగా, మరో రెండు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, , నిర్మాణ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.32 వేల చెక్కు పంపిణీ



**ఖానాపూర్ ఆర్ సి అక్షర రేఖ న్యూస్ జూన్ 07;** నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు నచ్చన్ ఎల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెత్తర్పు గ్రామానికి చెందిన రత్నాల శ్రీనివాస్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూతగా సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.32 వేల ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ చెక్కును కడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు గంగన్న బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బొడ్డు గంగన్న మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెంటనే స్పందిస్తూ అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నచ్చన్ ఎల్లాపూర్ ఉప సర్పంచ్ లక్ష్మి ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కిషన్, వెంకటేష్, రాజన్న, భూమన్న, నారాయణ, భూచ్చన్న, పోషలింగు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సప్తమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ



**జగిత్యాల, జూన్ 07, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణము లోని చింతకుంట చెరువు సమీపంలోని శ్రీ సూర్య దనవంతరి నగర్ లో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో అధిక జ్యేష్ట మాసం శుక్ల పక్షం సప్తమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకంను భక్తులచే ఘనంగా నిర్వహించారు సప్తమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేశారు తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈ కార్యక్రమంలో అర్చకులు సూర్య భగవానుని విశిష్టతను వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహాయ కార్య దర్శి భారతాల రాజసాగర్ చెన్నూరి శ్రీధర్, యాంసాని శంకర్, అశోక్, ఎలిమేల సత్యనారాయణ, కావ్యశ్రీ,నాగరాజు, హరి కృష్ణ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మనిషి జీవన విధానంలో ఆహారం అత్యంత ప్రాధాన్యమైనది ఆహారాన్ని వ్యర్థం చేయకండి డాక్టర్ గంప విజయ కుమార్

**జగిత్యాల , జూన్7. అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** ప్రాణానికి ఆధారమైన ఆహారాన్ని





మనం ఎంత గౌరవంగా భావించాలో, అంతగా గౌరవిస్తున్నామా అనే ప్రశ్న నేడు ప్రతి ఒక్కరి ముందుంది. ఒకవైపు ప్రపంచంలో కోట్లాది మంది ఆకలితో అలమటిస్తుంటే, మరోవైపు ఇళ్లలో, హోటళ్లలో, వేడుకల్లో టన్నుల కొద్దీ ఆహారం వృథా అవుతోంది. ఈ పరిస్థితి మన బాధ్యతారాహిత్యాన్ని మాత్రమే కాకుండా సమాజంలోని అసమానతలను కూడా స్పష్టంగా తెలియజేస్తోంది. ఆహారాన్ని వృథా చేయడం కేవలం ఒక చెడు అలవాటు మాత్రమే కాదు, అది ఒక సామాజిక సమస్యగా మారింది. ఇంట్లో మిగిలిపోయిన అన్నం, కూరగాయలను చెత్తబుట్టలో వేయడం చిన్న విషయంగా అనిపించినా, దేశవ్యాప్తంగా చూస్తే అది భారీ నష్టంగా మారుతుంది. రైతు చెమటోడ్చి పండించిన ధాన్యం, కార్మికుడు శ్రమించి తయారు చేసిన ఆహారం చివరకు చెత్తగా మారడం సమాజానికి తీరని నష్టం. రైతు కష్టాన్ని గౌరవించడం అంటే ప్రతి గింజను విలువైనదిగా భావించడమే. మన దేశంలో ఇప్పటికీ లక్షలాది మంది ప్రజలు ఆహార కొరతతో బాధపడుతున్నారు. ఒక్క పూట భోజనం కోసం కష్టపడే కుటుంబాలు ఉన్నప్పుడు, ఆహారాన్ని నిర్లక్ష్యంగా వృథా చేయడం మానవత్వానికి విరుద్ధం. ప్రతి గింజలో రైతు శ్రమ, ప్రకృతి దయ, సమాజ సహకారం దాగి ఉంటాయి. ఈ విషయాన్ని గుర్తించినప్పుడే ఆహారం విలువ మనకు అర్థమవుతుంది. ఆహార వృథాను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కొన్ని చిన్న మార్పులు చేసుకోవాలి. అవసరానికి తగ్గట్టే వండుకోవడం, తినగలిగినంత మాత్రమే ప్లేట్‌లో తీసుకోవడం, మిగిలిన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలి. మిగిలిన ఆహారాన్ని అవసరమైన వారికి అందించడం ద్వారా ఒక మంచి సామాజిక బాధ్యతను నిర్వర్తించినవారమవుతాం. పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఇతర వేడుకల్లో ఆహార వృథా అత్యధికంగా జరుగుతోంది. అవసరానికి మించి వంటలు చేయడం వల్ల పెద్ద మొత్తంలో ఆహారం చెత్తగా మారుతోంది. దీనిని నివారించేందుకు నిర్వాహకులు ముందస్తు అంచనాలతో ఆహారం సిద్ధం చేయాలి. మిగిలిన ఆహారాన్ని అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, పేద కుటుంబాలకు అందించే వ్యవస్థను ఏర్పరచాలి. ప్రభుత్వాలు కూడా ఆహార వృథాను తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయి. అయితే చట్టాల కంటే ముఖ్యమైనది మనలోని నైతిక బాధ్యత. చిన్నప్పటి నుంచే పిల్లలకు ఆహారం విలువను బోధించడం ద్వారా భవిష్యత్ తరాలు మరింత బాధ్యతాయుతంగా ఎదుగుతాయి. మన భారతీయ సంస్కృతిలో అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపంగా భావించారు. గింజ కూడా వృథా చేయకూడదనే విలువలను మన పూర్వీకులు నేర్పించారు. ఆధునిక జీవనశైలిలో ఆ విలువలు కనుమరుగవుతున్నాయి. వాటిని మళ్లీ మన జీవితాల్లో భాగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆహారాన్ని వృథా చేయడం పర్యావరణానికి కూడా హానికరం. ఆహారం ఉత్పత్తి చేయడానికి ఉపయోగించిన నీరు, భూమి, శక్తి వంటి విలువైన వనరులు కూడా వృథా అవుతాయి. అదనంగా, చెత్తగా మారిన ఆహారం పర్యావరణ కాలుష్యానికి కారణమవుతుంది. కాబట్టి ఆహారాన్ని కాపాడటం అంటే పర్యావరణాన్ని కాపాడటమే. చివరగా, ప్రతి వ్యక్తి తన మనసులో ఒక చిన్న మార్పు తీసుకురావాలి. ఆహారం తీసుకునే ముందు "ఇది నాకు నిజంగా అవసరమా?" అని ఒక్కసారి ఆలోచించాలి. అవసరానికి మించి తీసుకుని తర్వాత వృథా చేయడం మానుకోవాలి. ఈ చిన్న మార్పే సమాజంలో పెద్ద మార్పుకు నాంది అవుతుంది. ఆహారాన్ని గౌరవించడం అంటే జీవనాన్ని గౌరవించడం. ప్రతి గింజను ఆదరించడం ద్వారా ఆకలి లేని, బాధ్యతాయుతమైన, సుస్థిరమైన సమాజ నిర్మాణానికి మనం తోడ్పడగలం. ఆహారాన్ని వృథా చేయకుండా కాపాడుకుందాం.ఇదే నిజమైన మానవత్వం, ఇదే సమాజానికి మనం అందించే గొప్ప సేవ.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉట్నూర్ సర్పంచ్ అనిత శ్రీనివాస్

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేయాలి వెడ్మ బొజ్జు పటేల్ :-**



**ఖానాపూర్ ఆర్ సి అక్షర రేఖ న్యూస్ జూన్ 07;** ఉట్నూర్ : మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అనిత శ్రీనివాస్ వార్డ్ మెంబర్ పందిరి భీమన్న, కాంగ్రెస్ లో చేరిన సర్పంచ్ అధికార పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు మరియు,ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని చేస్తున్న అబివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నాం అని అన్నారు.కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పతకాలను ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది తిలక్

**ఫుడ్ జోన్ ను ఖుఅస్త్రశీ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు తో కలిసి ప్రారంభించిన ఎర్రం బాలగంగాధర్ తిలక్...**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ జూన్ 7** ఖమ్మం నగర ప్రజలకు సరికొత్త రుచులను, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి 'మేధన్స్ ఫుడ్ జోన్' సిద్ధమైంది. ఖమ్మం నగరం గుట్టల బజార్, కిన్నెరసాని థియేటర్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ హోటల్‌ను ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, త్రీ టౌన్ ఏరియా కో–ఆర్డినేటర్ ప్రారంభించారు. హోటల్ నిర్వాహకులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. హోటల్‌ను ప్రారంభించిన అనంతరం యర్రం బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోజురోజుకూ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. పెరుగుతున్న జనాభా, నగర విస్తరణకు అనుగుణంగా ఇలాంటి ఆధునిక వసతులతో కూడిన హోటళ్లు రావడం శు భపరిణామన్నారు. వ్యాపార రంగాలు విస్తరించడం వల్ల స్థానిక యువతకు చేశారు. "ప్రజలకు కేవలం ఆహారాన్ని రుచిగా అందించడమే కాకుండా.. నాణ్యత, శుభ్రత పాటించినప్పుడే వ్యాపారం దీర్ఘకాలం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. మేదాన్స్ ఫుడ్ జోన్ నిర్వాహకులు కూడా అదే బాటలో పయనించి కస్టమర్ల మనసులు గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో లిమేధాన్స్ ఫుడ్ జోన్ యొక్క ప్రోప్రైటర్స్ కూచిపూడి శ్రీనివాసరావు,కూచిపూడి ఉదయ్ కుమార్ ను అభినందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఖుఅస్త్రశీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఖుఅస్త్రశీ జిల్లా కార్యదర్శి కొనిదేనా శ్రీనివాస్, ఖుఅస్త్రశీ అసోసియేషన్ అధ్యక్షులు కోమగిరే దుర్గ ప్రసాద్,ఖుఅస్త్రశీ జాయింట్ సెక్రటరీ వల్లూరి శ్రీకాంత్,కూరపాటి రుక్మారావు, జిల్లా సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ డి.శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి ముద్దు కృష్ణ, మెట్టు సల్మాన్, కూచిపూడి ప్రవీణ్ కుమార్, కూచిపూడి ఉపేందర్, దేవరకొండ ఫని, సురవెల్లి శ్రీనివాస్, కలకోట వెంకన్న, వెంపటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



పోలీసు మరియు ప్రెస్ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ లో పోలీస్ జట్టు ఘన విజయం పోరాడి ఓడిన గార్ల ప్రెస్ టీం క్రికెట్ మ్యాచ్ లో హాఫ్ సెంచరీ సాధించి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన గార్ల ఎస్సై సాయి కుమార్ ్బ్యాటింగ్,బౌలింగ్ లో రాణించి బౌలింగ్ లో హ్యాట్రిక్ సాధించిన సిఐ రవీందర్ బౌలింగ్ లో మెరిసిన డోర్నకల్ సిఐ చంద్రమౌళి "మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా గార్ల ఎస్సై సాయికుమార్ నిలవగా, బ్యాటింగ్, బౌలింగ్‌లో సమగ్ర ప్రదర్శన చేసిన బయ్యారం సీఐ రవీందర్‌ను మీడియా మిత్రుల ప్రత్యేకంగా అభినందన " గార్ల మండలం మర్రిగూడెం మినీ స్టేడియం లో గార్ల ప్రెస్ మరియు పోలీస్ 2 క్రికెట్ మ్యాచులను నిర్వహించారు .ఆద్యంతం ఆసక్తి గా సాగిన మ్యాచులు హోరాహోరీగా సాగాయి.పోలీస్ జట్టు మెరుగైన ప్రదర్శన ఇచ్చి జరిగిన రెండు మ్యాచుల్లో ఘన విజయం సాధించాయి. గార్ల ప్రెస్ కూడా మ్యాచ్ లో పోటా పోటీగా ఆడి పోరాడి ఓడింది. పోలీస్ మరియు ప్రెస్ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు పోలీస్ మరియు ప్రెస్ శాఖల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేసే ఉద్దేశంతో గార్ల మర్రిగూడెం గ్రౌండ్ నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 107 పరుగులు చేసింది. గార్ల ఎస్సై సాయికుమార్ అద్భుతంగా రాణించి 52 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 108 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ప్రెస్ జట్టు, పోలీస్ బౌలర్ల ధాటికి 87 పరుగులకే ఆల్ అవుట్ అయ్యారు. దీంతో పోలీస్ జట్టు 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. బయ్యారం సీఐ రవీందర్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ "గెలుపోటములు ముఖ్యం కాదు. రెండు శాఖల మధ్య స్నేహం, సమన్వయం పెరగడమే ఈ మ్యాచ్ ముఖ్య ఉద్దేశం" అని అన్నారు.

## వైరా కమ్మ జన సేవాసమితి వారి ఆధ్వర్యంలో

**ఉత్తమ విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ ..**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ జూన్ 7 వైరా** వైరా కమ్మ జన సేవాసమితి వారి ఆధ్వర్యంలో వైరా ,తల్లాడ, కొణిజెర్ల మండలాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో మార్చి 2026 లో వ్రాసిన 10వ తరగతి పరీక్షలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు 5000/- రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహకం అందచేసారు. ఈ కార్యక్రమానికి వైరా కమ్మజన సేవా సమితి అధ్యక్షులు కట్టా కృష్ణార్జున రావు, అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, విద్యార్థులలో స్ఫూర్తి నింపే విధంగా లక్ష్య నిర్దేశం చేసారు. విశిష్ట అతిథిగా వైరా మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి కాపా చంద్రకళ జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ హాజరైనారు.. కార్యక్రమంలో మండల విద్యాశాఖాది కారి చావా శ్రీనివాసరావు, బిక్కసాని దామోదర్ రావు ఖమ్మం కమ్మ సంఘం సభ్యులు, పోతినేని భూమేష్ , దొండపాటి రమేష్ , మందడపు మధుసూదన్ రావు, రామనేని రామస్వామి,కమ్మ జన సేవా సమితి ప్రధాన కార్యదర్శి చింతనిప్పు రాంబాబు , ఉపాధ్యక్షులు ,అడపా రామకోటయ్య, జాయింట్ సెక్రటరీ సూర్యదేవర శ్రీధర్, కోశాధికారి ఏనుగు హనుమంతరావు, సభ్యులు బండి కృష్ణ ప్రసాద్ , శ్రీరామనేని భాస్కర్ ,పాలేటి నరసింహారావు ,కాపా వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మేక లావణ్యకు ఘనంగా



**ఖానాపూర్ ఆర్ సి అక్షర రేఖ న్యూస్ జూన్ 07,** జన్నారం: మండలం, తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గత ఏడు సంవత్సరాలుగా సేవలందించిన మేక లావణ్యకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆదివారం రోజున ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ఆమె సేవలను కొనియాడారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, మేక లావణ్య గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేశారని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం, తాగునీరు, పచ్చదనం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చూపిన చొరవ ప్రశంసనీయమని అన్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఓర్పుతో విని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. అధికారిగా మాత్రమే కాకుండా గ్రామ కుటుంబ సభ్యురాలిగా మెలిగారని, ఆమె సేవలను గ్రామ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా మేక లావణ్యను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తనకు సహకరించిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తిమ్మాపూర్ గ్రామంతో తనకు ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని, ఇక్కడి ప్రజల ప్రేమాభిమానాలను ఎప్పటికీ మరువలేనని భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, గ్రామస్థులు బారి సంఖ్యలో పాల్గొన్నారు.

## పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌళిక వసతుల విస్తరణ...

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**విద్యుత్ డిమాండ్ పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా కోతలు లేవు**

**భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం**

**ఖమ్మం పాకబండలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల**





**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ జూన్ 07:** పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక వసతులను నిరంతరం విస్తరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఆదివారం ఖమ్మం నగరంలోని పాకబండ ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఉపకేంద్రాన్ని నిర్మించడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నుంచే నిర్వహించే విధంగా ఏర్పాటు ఫేస్ చేసినట్లు తెలిపారు. గతంతో పోలిస్తే ఖమ్మం జిల్లాలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగినప్పటికీ వ్యవసాయం, పరిశ్రమలు, గృహ అవసరాలు సహా అన్ని రంగాలకు ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. 2023లో రాష్ట్ర పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా ప్రస్తుతం 18,548 మెగావాట్లకు పెరిగిందన్నారు. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ, పరిశ్రమలు, ఫార్మాసిటీ, డేటా సెంటర్లు, వ్యవసాయ రంగ విస్తరణ వంటి కారణాలతో భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు మరింత పెరుగుతాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి 2030 నాటికి 20 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపకేంద్రాలు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను బలోపేతం చేయాలని అధికారులను సూచించారు. అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపును వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో విద్యుత్ వినియోగం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ మౌళిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నగరంలో మరో ఐదు విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూముల కేటాయింపును వారం రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఎన్పిడిసియల్ ఎస్ఈ శ్రీనివాస చారి, మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు..



**జమ్మికుంట జూన్ 07 అక్షర రేఖ** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో ఈ ఝుజూజూఎ ాబఅఝుఎ కార్యక్రమంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉన్నడం కోసం వారంలో ఒకరోజైన ఆదివారం ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఈ యొక్క కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలుపుతూ డిగ్రీ కళాశాల మైదానంలో పాల్గొన్న వారి ఆరోగ్యం విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపి మైదానంలో ఉన్నటువంటి పిల్లలతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొలుగురి సురేష్, మాచర్ల రాజు,దిడ్డి రాము, మేనేజర్ జి రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఏఈ వికాస్ ,గోవింద, కుమారస్వామి,సాయి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు..

## భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాలు

**సుందరయ్య నగర్‌లో సందడి చేసిన గ్రామవాసులు**



**ఖానాపూర్ ఆర్ సి (శనిగారపు రామ్ చరణ్)అక్షర రేఖ న్యూస్ జూన్ 07,** జన్నారం: మండలం పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్ గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ అమ్మవారి బోనాల వేడుకలు ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. డప్పుల చప్పుళ్లు, భక్తి గీతాలతో గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రత్యేక ఆకర్షణగా ఊరేగింపు బోనాల ఊరేగింపులో యువకులు, మహిళలు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. పలువురు గ్రామ పెద్దలు గ్రామానికి శాంతి సౌభాగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఐక్యతను చాటిన గ్రామ ప్రజలు పోచమ్మ బోనాల సందర్భంగా గ్రామవాసులు ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి భావనతో నిర్వహించిన ఈ వేడుకలు సుందరయ్య నగర్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.

## మహిళా సాధికారిక కోసం డాక్టర్ ఎంఏ ఫర్హా సేవలు అభినందనీయం..

**డాక్టర్ ఫర్హా సామాజిక సేవలను కొనియాడిన సినినటుడు సోనూ సూద్..**

**ఐతీ.వీ.ూా.ఫర్హా కు సినినటుడు సోనూ సూద్ ఘన సత్కారం..**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ జూన్ 07** మహిళా సాధికారిత, బాలికలకు, మహిళలకు అక్షరాస్యత ఆవశ్యకత,నేటి సమాజంలో మహిళలకు సాంకేతిక పరిజ్ఞానం పెంపు, అంశాలు,ఇతర సామాజిక సేవల పట్ల ముందు వరుసలో ఉన్న ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన మాజీ మిస్సెస్ ఇండియా డాక్టర్ ఎంఏ ఫర్హా సేవలు అభినందనీయమని, శభాష్ ఫర్హా అని ప్రముఖ బాలీవుడ్ సినీ నటుడు సోనూ సూద్ ఆదివారం హైదరాబాద్లో ప్రత్యేకంగా ఆమెను కలిసి అభినందించారు.. ఆమె నేటి వరకు నిర్వహించిన సామాజిక సేవలు...పలు అంశాలను అడిగి తెలుసుకుని ఆమెకు చెందిన డాక్యుమెంటరీని వీక్షించి ఆమె సేవల పట్ల ఆయన ముగ్ధులయ్యారు. ఒక ముస్లిం సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ ఎం ఏ ఫర్హా.. తన సామాజిక సేవలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న బాలికల సమస్యల పరిష్కారం, బాలికలకు నోట్ పుస్తకాలు, పరీక్ష సమయాల్లో వారిలో మానసిక స్థైర్యాన్ని నింపిన సందేశాలు... అనేక సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ ప్రశంసనీయమని ఆయన ఆమె నిర్వహించిన కార్యక్రమాలకు కీప్ ఇట్ అప్ అని అన్నారు.. సోషల్ యాక్టివిటీస్ అంశంలో తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హీరో సోనూసూద్ అభివర్ణించారు.. ప్రతి ఒక్కరు ఆయా రంగాలలో రాణిస్తూనే ఉంటారన్నారు. మన సంపాదనలో కొంత భాగాన్ని నిరుపేదలు ఖర్చు పెట్టినప్పుడే ఇస్లాం ధర్మాన్ని అనుసరించిన వార మవుతామని ఆయన గుర్తు చేశారు.అతి చిన్న వయసు లోనే సామాజిక సేవ కోణం.. న్యాయవాద వృత్తి... క్రీడా రంగంలో బ్రాండ్ అంబాసిడర్ గా రాణిస్తున్న డాక్టర్ ఎం ఏ ఫర్హాకు ఆ అల్లాహ్ తాలాహ్ సంపూర్ణ శక్తిని ప్రసాదించాలని ఆయన అల్లాహ్ తాలాహ్ తో దువా ద్వారా వేడుకుంటానని పేర్కొన్నారు.. నేటి యువత పెడదోవ పట్టకుండా... చెడు వ్యసనాల నుంచి కాపాడే విధంగా జరిగే మంచి కార్యక్రమాలకు ఫర్హా బ్రాండ్ అంబాసిడర్ కావాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు..

## జూన్ 10లోగా ఓటరు జాబితా అనామలీస్ లను పూర్తిగా పరిష్కరించాలి...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి**

**అనామలీస్ ల సవరణకు బీఎల్ఓలు ఇంటింటి పరిశీలన తప్పనిసరి**

**రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో, ఖమ్మం నగరంలో**

**ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ జూన్ - 07:** ఆదివారం ఖమ్మం నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. రఘునాథ పాలెం మండలంలోని కోటపాడు గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనతరం అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ ఖమ్మం నగరంలో రెండవ డివిజన్ పాండురంగాపురంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 2002 ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో నమోదైన ఓటర్లు, వారి వారసులు, కుటుంబ సభ్యులను ప్రస్తుత ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో గుర్తించిన అనామలీస్ లను వెంటనే సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# కష్ట జీవుల బ్రతుకు బండి జాడేది!?

కరోనా సమయం లో రద్దయ్యినా నాగపూర్ ప్యాసింజర్

అదే దారి లో రద్దు అయ్యిన మణుగూరు ప్యాసింజర్,పెద్దపల్లి ప్యాసింజర్

ఈ విషయాల పై రైల్వే బోర్డు చైర్మెన్ లేఖ రాసిన సామాజిక కార్యకర్త ఈశ్వర లింగం

**గార్ల,జూన్ 7(అక్షర రేఖ)** రైలు ప్రయాణికులు మరియు కూలీల ప్రయోజనార్థం -- కాజీపేట - విజయవాడ (337-338) ప్యాసింజర్ రైలును పునరుద్ధరించాలని,అలాగే శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ (12713) ఽ సికింద్రాబాద్ - విజయవాడ (12714) రైళ్లకు గార్లలో హాల్టింగ్ (స్టాప్) కల్పించాలని వినతి ఈ క్రింది రైల్వే స్టేషన్ల పరిధిలోని పేద ప్రజలు, నిరుద్యోగ యువత జీవనోపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎలుగూరు, నెక్కొండ, ఇంటికన్నె, కేసముద్రం, తాళ్లపూసలపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు, నిరుద్యోగ యువత తమ దైనందిన కూలీ పనుల నిమిత్తం జిల్లా కేంద్రమైన మహబూబాబాద్‌కు వస్తుంటారు. అలాగే గుండ్రాతిమడుగు, గార్ల, డోర్నకల్, పాపటపల్లి, మల్లెమడుగు ప్రాంతాలకు చెందిన దాదాపు 4000 మంది నిరుద్యోగ యువత దైనందిన కూలీ పనుల ద్వారా జీవనోపాధి పొందేందుకు ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్తుంటారు. చింతకాని - మోటుమర్రి ప్రాంత ప్రజలు, యువత తమ పనుల నిమిత్తం మధిర పట్టణానికి వెళ్తుంటారు. అదేవిధంగా గార్ల మండలం, ఇల్లందు నియోజకవర్గం, మహబూబాబాద్ జిల్లాతో పాటు సీతంపేట, షేర్‌పూర్, ఇల్లందు, టేకులపల్లి, సుధిమల్ల,గౌరారం, కారేపల్లి,మండలం వంటి గిరిజన ప్రాంతాలకు చెందిన ప్రజలు చాలామంది గార్ల మండలానికి వస్తుంటారు. ఇక్కడి నుండి అనేకమంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు ఇతర ప్రజలు తమ జీవనోపాధి కొరకు వివిధ ప్రాంతాలకు ప్రయాణించాల్సి ఉంటుంది. కానీ వారికి ప్రయాణించడానికి సరైన రైల్వే స్టాప్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైలు ప్రయాణికులు మరియు సాధారణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేను స్వయంగా గమనించాను. కావున, పూర్వపు కాజీపేట - విజయవాడ మరియు విజయవాడ - కాజీపేట (రైలు నెం. 337-338) ప్యాసింజర్ రైలు సేవలను పునరుద్ధరించాలని కోరుతున్నట్లు రైల్వే చైర్మెన్ లేఖ రాసిన పేర్కొన్నారు. అలాగే, ఈ కష్టకాలంలో పేద ప్రజలు, నిరుద్యోగ యువత తమ దైనందిన కూలీ పనుల కొరకు ప్రయాణించేందుకు వీలుగా విజయవాడ - సికింద్రాబాద్ శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12713 / 12714) రైలుకు గార్ల మండల కేంద్రంలో స్టాప్ (హాల్టింగ్) కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనితో పాటు, పైన పేర్కొన్న సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని డోర్నకల్ వద్ద రైలు నెం. 12764/12763 పద్మావతి ఎక్స్‌ప్రెస్‌కు కూడా స్టాప్ కల్పించాల్సిందిగా కోరుతున్నాను. గతం లో కూడా మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కి కూడా పలుమార్లు వినతి పత్రం ఇచ్చినట్లు గా సామాజిక కార్యకర్త కందునూరి ఈశ్వరలింగం తెలియజేశారు.



# తల్లాడ మండలంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి విస్తృతంగా పర్యటన ..

17,41,500 సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన..

ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

మంగాపురంలో 20 లక్షల రూపాయలతో

నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం...

**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ జూన్ 7 తల్లాడ** తల్లాడ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 63 మంది లబ్ధిదారులకు రూ.17,41,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యం మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో కూడా ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు తెలగవరంలో నూతన గృహప్రవేశానికి హాజరు.. తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో నూతన గృహప్రవేశం ఆదివారం సర్పంచ్ భూక్యా కాళోజీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాగమయి హాజరై నూతన గృహప్రవేశం లో పాల్గొన్నారు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగాపురంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం.. మంగాపురం గ్రామంలో సర్పంచ్ దుగ్గిదేవర నాగ నరసింహారావు ఉపసర్పంచ్ గుజ్జలపూడి చింటూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మరిన్ని సంక్షేమ



పథకాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో అర్హులైన అందరికీ కొత్త పెన్షన్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం స్థల దాతలను అభినందించారు. కొత్త వెంకటగిరి గ్రామంలో నూతన గృహ ప్రవేశాలు.. తల్లాడ మండలం కొత్త వెంకటగిరి సర్పంచి దీవెల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నూతన గృహప్రవేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, తల్లాడ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఎంపీడీవో ఏ. శ్రీధర్ రాజు, తల్లాడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, జక్కంపూడి కిషోర్, దీవెల కృష్ణయ్య,తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, అన్నారుగూడెం వీడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ మమత,మాజీ ఎంపిటిసి తాళ్ల జోసఫ్, పినపాక సర్పంచ్ గుర్రం శ్రీను, రాయల రాము, మాజీ సర్పంచ్ శీలం కోటిరెడ్డి, కొమ్మినేని బాబు,అన్నెం కోటిరెడ్డి, ఎర్రి నరసింహారావు, వెంగన్నపేట సర్పంచ్ మౌనిక, మాజీ జెడ్పిటిసి ముకర ప్రసాద్, అంబేద్కర్ నగర్ ఉప సర్పంచ్ మార్సకట్ల బాబు, గణేశుల రవి, తాళ్ల వెంకటి, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ , వరికొల్లు వంశీ, లోకల్ కేవీ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అజయ్, అన్ని గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు, మాజీ ప్రజా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# లంచం ఇవ్వకుంటే నీ భార్యను కూడా అరెస్ట్ చేస్తాం..

## సీఐ మహేందర్ కేసులో వెలుగులోకి కీలక విషయాలు

ఇటీవల సైబర్ క్రైమ్ బ్యూరో సీఐ మహేందర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సంగతి తెలిసిందే. హైదరాబాద్ -- నాంపల్లిలోని సైబర్ క్రైమ్ బ్యూరోలో ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించగా.. బాధితుల నుంచి రూ.2 లక్షల డబ్బులు తీసుకుంటూ సీఐ మహేందర్ ఏసీబీకి చిక్కాడు. కాగా సీఐ మహేందర్ కేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లంచం ఇవ్వకపోతే నీ భార్యను కూడా అరెస్ట్ చేస్తామని.. మా ఏసీపీ కూడా రూ.30 లక్షలు అడుగుతున్నాడని సీఐ మహేందర్ బాధితుడిని డిమాండ్ చేసినట్టు తేలింది. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి వందల కోట్ల సైబర్ క్రైమ్ కేసులో అరెస్ట్ అయ్యి ఖమ్మం జైలులో ఉండగా.. సీఐ మహేందర్ మరో కేసులో పీటీ వారెంట్ తీసుకుని చంచల్ గూడ జైలుకు తరలించాడు. సీఐ మహేందర్ నిందితుడి తండ్రికి ఫోన్ చేసి, నీ కొడుకుని మరికొన్ని కేసుల్లో అరెస్ట్ చేయాల్సి వస్తుందని బెదిరించి రూ.2 లక్షలు వసూలు చేసినట్టు గుర్తించారు. అంతేకాదు నిందితుడు బెయిల్ మీద బయటికి వచ్చిన తర్వాత నీ భార్య ఫోన్ నుండి వేరే నిందితుడికి డబ్బు బదిలీ అయిందని, ఆమెను కూడా అరెస్టు చేయాల్సి ఉంటుందని రూ.7 లక్షలు ఇవ్వాలని సీఐ మహేందర్ బెదిరింపులకు పాల్పడినట్టు సమాచారం.ల సీఐ మహేందర్ ఏసీపీ కూడా రూ.30 లక్షలు అడుగుతున్నాడని, తోటి సీఐ శ్రీను కూడా డబ్బులు అడుగుతున్నాడని తెలుపడంతో.. అప్పటికే తన భార్య 5 నెలల బాలింతగా




ఉండడంతో నిందితుడు డబ్బులు ఇచ్చేందుకు అంగీకరించి సీఐ మహేందర్‌కు విడతల వారిగా రూ.3 లక్షలు చెల్లించినట్టు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మరో రూ.4 లక్షలు కూడా ఇవ్వాలని సీఐ మహేందర్ తీవ్రంగా ఒత్తిడి చేయడంతో సదరు నిందితుడు ఏసీబీని ఆశ్రయించాడు. నిందితుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు సీఐ మహేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## ముదిగొండ మండల కేంద్రంలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క...

పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు...



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్. జూన్ 7** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండల కేంద్రంలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు.. నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి సమీక్షించి,పలు సూచనలు చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,హస్త కళాల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ,పాల్గొన్నారు..

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నంచర్లలో జామ తోట దగ్ధం

**పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో గోలి రాజేందర్ రెడ్డి అనే రైతుకు చెందిన జామ తోట ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దద్దమైంది. గ్రామ సమీపంలోని తన వ్యవసాయ భూమిలో రాజేందర్ రెడ్డి రెండు ఎకరాల్లో జామ తోటను సాగు చేశారు. ఆదివారం ఉదయం తోట పక్కనే వదులుగా ఉన్న తీగలు గాలికి చెట్టుకు తగలడంతో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి జామ తోటకు అంటుకున్నట్టు తెలిపారు. దీంతో రెండు ఎకరాల్లోని జామ తోట పూర్తిగా దగ్ధమైందని బాధిత రైతు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని రైతు రాజేందర్ రెడ్డి కోరారు.

## ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం


**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన మేకల సౌమ్య అనే విద్యార్థిని బాసరలో ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించగా ఆమెను గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ధర్మారం మోడల్ స్కూల్ లో 2025- 26 విద్యా సంవత్సరంలో టెన్త్ చదివిన సౌమ్య 600 మార్కుల గాను 562 మార్కులు సాధించింది. సదరు విద్యార్థికి ట్రిపుల్ ఐటీ లో సీటు వచ్చింది. దీంతో ఆదివారం విద్యార్థిని సౌమ్యను ఆ గ్రామంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో స్థానికుడు మోతె వెంకటేష్, వార్డు సభ్యులు తోడేటి సాగర్ శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనకయ్య మాట్లాడుతూ విద్యార్థిని సౌమ్య ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత విద్యను ధర్మారం మోడల్ స్కూల్లో చదివి టెన్త్ లో 562 మార్కులు సాధించడం హర్షనీయమని అన్నారు. సౌమ్య తండ్రి ఉపాధి కోసం గల్ఫ్ దేశంలో ఉండటం, తల్లి గ్రామంలో కూలీగా పనిచేస్తుందని వారి శ్రమను గుర్తించి రేయింబవళ్ళు కష్టపడి చదివి బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించడం ఆనందదాయకంగా ఉందని ఆయన కొనియాడారు. విద్యార్థిని సౌమ్య స్ఫూర్తితో గ్రామంలోని మిగతా విద్యార్థులు టెన్త్ లో టాప్ మార్కులు సాధించి బాసరలో సీటు సాధించేందుకు ప్రయత్నించాలని సర్పంచ్ కనకయ్య సూచించారు.

## రామగుండం బల్దియాలో సండే సందడి.. ఆసనాలు.. ఆటలతో గడిపిన అధికారులు, ప్రజా ప్రతినిధులు



**కోల్ :** రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో హ్యాపీ సండే సందడి నెలకొంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆసనాలు.. ఆటలు పాటలతో ఆనందంగా గడిపారు. ఆరోగ్య కరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి 'హ్యాపీ సండే' కార్యక్రమం అవసరమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత మార్చి నెలలో కూడా ఈ హ్యాపీ సండే కార్యక్రమాన్ని గోదావరి నది లో చెత్త ఏరి వేసిన తరువాత క్రీడా పోటీలు నిర్వహించి ఘనంగా చేపట్టినట్లు చెప్పారు. డిజిటల్ స్క్రీన్స్ కు అలవాటు పడి శారీరక , మానసిక సామర్థ్యాన్ని పెంచే యోగా, క్రీడలలో ప్రజలు భాగస్వాములు కాకపోవడం వల్ల రోగాల బారిన పడి హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ డబ్బులు ఖర్చు పెట్టు కోవాల్సిన దుస్థితి అలాగే అనేక ఇబ్బందులు పడే పరిస్థితి కూడా తలెత్తుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో మెట్రో నగరాలకు మాత్రమే పరిమితమైన ఈ కార్యక్రమాన్ని స్థానికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆరోగ్యం పై ఇప్పటికే కొంత మేర స్పృహ వచ్చిశీదని నగరంలోని మైదానాలలో చాలా మంది కనిపిస్తున్నారని అన్నారు. ఇది శుభ పరిమాణమని అన్నారు. రామగుండం నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దే ఎం ఎల్ ఎ ప్రయత్నం లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , నగర పాలక సంస్థ టీపీఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి మౌనిక , యోగా గురు గణేష్, వ్యాయమ ఉపాధ్యాయులు శోభారాణి, తిరుపతి,దావీద్ సీవోలు, ఆర్‌పీలు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా యోగాతో పాటు కబడ్డీ, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలకు మెమెంటో, బహుమతుల ప్రదానం చేశారు.

# రాత్రి పూట ఆకలవుతుందని స్నాక్స్ తినకండి.. వీటిని తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది..



అర్ధరాత్రి ఆకలి వేయగానే చాలామంది వెంటనే ఇన్‌స్టంట్ నూడుల్స్ వైపు మొగ్గు చూపుతారు. కేవలం కొన్ని నిమిషాల్లో తయారయ్యే ఈ ఆహారం తాత్కాలికంగా ఆకలిని తీర్చినా, ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలు చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో తరచూ ఇన్‌స్టంట్ నూడుల్స్ తినడం గుండె ఆరోగ్యం, రక్తపోటు, నిద్ర, జీవక్రియలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు. ఇన్‌స్టంట్ నూడుల్స్‌లో ప్రధానంగా అధిక మొత్తంలో సోడియం (ఉప్పు) ఉంటుంది. ఒక ప్యాకెట్ నూడుల్స్‌లో సుమారు 800 నుంచి 1,200 మిల్లీగ్రాముల వరకు సోడియం ఉండే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సూచనల ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 2వేల మిల్లీగ్రాముల కంటే తక్కువ సోడియం మాత్రమే తీసుకోవాలి. అంటే ఒక్క బౌల్ నూడుల్స్‌తోనే రోజువారీ పరిమితికి సగానికి పైగా చేరుకునే అవకాశం ఉంటుంది. సోడియం అధికంగా తీసుకున్నప్పుడు శరీరంలో నీరు నిల్వ ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో రక్తనాళాల్లో ఒత్తిడి పెరిగి గుండె మరింత కష్టపడాల్సి వస్తుంది. ఫలితంగా రక్తపోటు పెరిగే ప్రమాదం ఉంటుంది. ఇప్పటికే అధిక రక్తపోటు లేదా గుండె జబ్బుల కుటుంబ చరిత్ర ఉన్నవారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. నిపుణుల ప్రకారం సమస్య కేవలం నూడుల్స్ తినడంలోనే కాదు, వాటిని రాత్రి ఆలస్యంగా తినడంలో కూడా ఉంటుంది. సాధారణంగా రాత్రి సమయంలో శరీరంలోని రక్తపోటు సహజంగా కొంత తగ్గుతుంది. దీనివల్ల గుండె, రక్తనాళాలకు విశ్రాంతి లభిస్తుంది. అయితే అధిక సోడియం కలిగిన ఆహారాన్ని రాత్రి వేళల్లో తీసుకుంటే ఈ సహజ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. అదే సమయంలో మూత్రపిండాలు (కిడ్నీలు) రాత్రి వేళల్లో కొంత నెమ్మదిగా పనిచేస్తాయి. ఫలితంగా శరీరంలోకి చేరిన అదనపు సోడియాన్ని బయటకు పంపేందుకు ఎక్కువ సమయం పడుతుంది. దీంతో రక్తపోటుపై ప్రభావం ఎక్కువసేపు కొనసాగుతుంది. రాత్రి సమయంలో ఇన్సులిన్ సున్నితత్వం కూడా తక్కువగా ఉంటుంది. అలాంటి సమయంలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే నూడుల్స్ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఇది జీవక్రియల సమతుల్యతను దెబ్బతీస్తుంది. నిద్రపై కూడా ఈ అలవాటు ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. రాత్రి ఆలస్యంగా భారీ ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి అసౌకర్యంగా అనిపించడమే కాకుండా నిద్రకు అవసరమైన హార్మోన్ల పనితీరుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో నిద్ర నాణ్యత తగ్గుతుంది. రాత్రిపూట తరచూ అధిక సోడియం ఉన్న ఆహారాలు తీసుకునే వారిలో ఉదయం లేవగానే తలనొప్పి, అలసట, రక్తపోటు స్వల్పంగా పెరగడం వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కనుక అర్ధరాత్రి ఆకలి వేస్తే ఇన్‌స్టంట్ నూడుల్స్‌కు బదులుగా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం మంచిది. చిన్న గిన్నె పప్పు, వేయించిన మఖానా (ఫాక్స్ నట్స్), అరటిపండు, ఉప్పు లేని డ్రైఫ్రూట్స్, పసుపు కలిపిన గోరువెచ్చని పాలు లేదా కమోమిల్ టీ, కొద్దిగా పీనట్ బటర్ రాసిన గోధుమ రొట్టె వంటి ఆహారాలు ఆరోగ్యకరమైన ఎంపికలుగా ఉంటాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం నూడుల్స్‌ను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. అయితే వాటిని ప్రతిరోజూ ముఖ్యంగా రాత్రి 10 గంటల తర్వాత తినే అలవాటుగా మార్చుకోవద్దు. ఒకవేళ తినాల్సి వచ్చినా పరిమిత మోతాదులో, తక్కువ ఉప్పు కలిగిన ఎంపికలను ఎంచుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## ఫ్రిజ్‌లో చీజ్ ను నిల్వ ఉంచుతున్నారా.. అయితే ఈ ముఖ్యమైన విషయాలను తెలుసుకోవాల్సిందే..



పాలతో తయారు చేసే పదార్థాల్లో చీజ్ ఒకటి. చీజ్ తో రకరకాల పదార్థాలను తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. చీజ్ తో చేసే పదార్థాలు చాలా రుచిగా ఉంటాయి. అయితే ఫ్రిజ్‌లో చీజ్‌ను నిల్వ చేయడం చాలా మందికి ఉన్న అలవాటు. దాన్ని ఎలా నిల్వ చేస్తున్నామన్న విషయం చీజ్ నాణ్యత, తాజాదనం, ఆరోగ్య భద్రతపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చీజ్‌ను ప్లాస్టిక్ సంచుల్లో నిల్వ చేయడం సౌకర్యవంతంగా అనిపించినప్పటికీ, అది సరైన పద్ధతి కాదని హెచ్చరిస్తున్నారు. చీజ్‌ను ప్లాస్టిక్ బ్యాగ్‌లో ఉంచినప్పుడు లోపల తేమ ఉండే అవకాశం ఉంటుంది. ఈ తేమ కారణంగా అవాంఛిత ఫంగస్ (మోల్డ్) వేగంగా పెరిగే పరిస్థితులు ఏర్పడతాయి. అంతేకాకుండా కొన్ని రకాల బ్యాక్టీరియా కూడా ఇలాంటి తడి వాతావరణంలో సులభంగా పెరిగే ప్రమాదం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. మరో ముఖ్యమైన అంశం ప్లాస్టిక్‌లో ఉండే రసాయనాలు. చీజ్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉండటం వల్ల ప్లాస్టిక్‌లోని కొన్ని పదార్థాలు ఆహారంలోకి చేరే అవకాశం ఉంటుందని ఆహార భద్రత నిపుణులు చెబుతున్నారు. దీంతో దీర్ఘకాలికంగా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉంటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**ఇలా చేయాలి..**

చీజ్‌ను సురక్షితంగా నిల్వ చేయాలంటే కాగితం ఆధారిత ర్యాపింగ్‌ను ఉపయోగించడం మంచిది. పార్చ్‌మెంట్ పేపర్ లేదా వెక్స్ పేపర్‌లో చీజ్‌ను చుట్టి, ఆ తర్వాత మూత ఉన్న డబ్బాలో ఉంచితే మరింత మెరుగైన ఫలితం ఉంటుంది. ఈ విధానం వల్ల చీజ్‌కు అవసరమైనంత గాలి ప్రసరణ లభించడంతోపాటు అదనపు తేమ పేరుకుపోకుండా ఉంటుంది. కాగితం చీజ్‌ను శ్వాసించడానికి అవకాశం కల్పిస్తుంది. దీంతో దాని సహజ రుచి, ఆకృతి, తాజాదనం ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంటాయి. అదే సమయంలో ఫంగస్ పెరుగుదల ప్రమాదం కూడా తగ్గుతుంది. అందువల్ల ఫ్రిజ్‌లో చీజ్‌ను నిల్వ చేసే సమయంలో ప్లాస్టిక్ సంచులను ఉపయోగించే బదులుగా పార్చ్‌మెంట్ లేదా వెక్స్ పేపర్‌ను ఎంచుకోవడం ఉత్తమం. ఈ చిన్న మార్పు చీజ్‌ను ఎక్కువకాలం తాజాగా ఉంచడమే కాకుండా ఆహార భద్రతను కూడా మెరుగుపరుస్తుంది.

## రోజూ కంప్యూటర్లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారా.. ఈ సులభమైన వ్యాయామాలు చేయండి..



నేటి ఉద్యోగ జీవితంలో ఎక్కువ సమయం కంప్యూటర్ ముందు కూర్చొని పనిచేయడం సాధారణంగా మారిపోయింది. అయితే గంటల తరబడి ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మెడ నొప్పి, భుజాల బిగుతు, వెన్నునొప్పి, నడుము సమస్యలు వంటి అనేక శారీరక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లను నిరంతరం ఉపయోగించే వారిలో ఈ సమస్యలు మరింత ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే రోజువారీ జీవితంలో కొన్ని సులభమైన వ్యాయామాలను చేర్చుకోవడం ద్వారా ఈ అసౌకర్యాలను తగ్గించుకోవచ్చని ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు.

**థొరాసిక్ రొటేషన్ స్ట్రెచ్..**

కంప్యూటర్ లేదా మొబైల్ స్క్రీన్ వైపు ఎక్కువసేపు తల వంచి చూడటం వల్ల మెడ, భుజాలపై అదనపు ఒత్తిడి పడుతుంది. దీని ఫలితంగా కండరాలు బిగుసుకుపోయి నొప్పి, అసౌకర్యం ఏర్పడుతుంది. ఈ ప్రభావాలను తగ్గించేందుకు శరీర కదలికలను పెంచే కొన్ని స్ట్రెచింగ్ వ్యాయామాలు ఉపయోగపడతాయి. అలాంటి వ్యాయామాల్లో మొదటిది థొరాసిక్ రొటేషన్ స్ట్రెచ్. ఈ వ్యాయామం కోసం నాలుగు కాళ్లపై నిలబడి ఒక చేతిని నేలపై ఉంచి, మరో చేతిని శరీరానికి ఆనించి ఉంచాలి. ఆ తర్వాత నెమ్మదిగా ఛాతిని పైవైపు తిప్పుతూ చేతిని పైకి ఎత్తి, తిరిగి మొదటి స్థితికి రావాలి. ఈ కదలిక వెన్నెముక మధ్య భాగం కదలికలను మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా ఛాతి భాగాన్ని తెరచి బిగుతును తగ్గిస్తుంది.

**థ్రెడ్ ది నీడిల్ స్ట్రెచ్..**

థ్రెడ్ ది నీడిల్ స్ట్రెచ్ కూడా కార్యాలయ ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరమైన వ్యాయామంగా ఉంటుంది. టేబుల్‌టాప్ స్థితిలో ఉండి ఒక చేతిని ఎదురుగా ఉన్న చేతి కిందుగా నేలపైకి జార్చాలి. ఆ తర్వాత అదే చేతిని పైవైపు ఎత్తుతూ ఛాతిని తెరవాలి. ఈ వ్యాయామం మెడ, భుజాలు, పైభాగం వెన్నులో పేరుకుపోయిన ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. మరో ప్రభావవంతమైన వ్యాయామం ఓపెన్ బుక్ స్ట్రెచ్. పక్కకు పడుకుని పై కాలి మోకాలి కింద దిండు లేదా కుషన్ ఉంచాలి. శరీర కింది భాగాన్ని కదపకుండా పై భాగాన్ని నెమ్మదిగా వెనక్కి తిప్పుతూ పై చేతిని ఎదురువైపు చాపాలి. పుస్తకం తెరిచినట్లుగా కనిపించే ఈ కదలిక ఛాతి కండరాలను సాగదీసి మెడ, భుజాలు, పై వెన్ను భాగంలోని బిగుతును తగ్గించడంలో సహాయపడుతుంది.

**వై-టి-డబ్ల్యూ-ఐ ఎక్స్‌టెన్షన్స్..**

వై-టి-డబ్ల్యూ-ఐ ఎక్స్‌టెన్షన్స్ అనే వ్యాయామం భంగిమను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పొట్టపై పడుకుని చేతులను ముందుగా్ ఆకారంలో చాపి, తర్వాత ు, ఔ ఆకారాల్లో కదిలిస్తూ మళ్లీ మొదటి స్థితికి తీసుకురావాలి. ఈ వ్యాయామం పై వెన్ను, భుజాలు, భంగిమను నిలబెట్టే కండరాలను బలపరుస్తుంది. ముఖ్యంగా కంప్యూటర్ ముందు ఎక్కువసేపు కూర్చునే వారిలో వంగిన భుజాలను సరిచేయడంలో ఇది సహాయపడుతుంది. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం వల్ల కండరాల బిగుతు తగ్గి శరీర కదలికలు మెరుగుపడతాయి. అలాగే ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను తగ్గించడంలో సహాయపడతాయి. పని మధ్యలో చిన్న విరామాలు తీసుకుంటూ ఈ తరహా స్ట్రెచింగ్ వ్యాయామాలను అలవాటు చేసుకోవడం ద్వారా మెడ, భుజాలు, వెన్నెముక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# సంపాదకీయం

## నక్సల్ ముక్త్ భారత్‌కు కొత్త సవాళ్లు!

వామపక్ష తీవ్రవాదం నుంచి భారత్‌ను విముక్తం చేసే లక్ష్యాన్ని సాధించినట్టు ఈ ఏడాది మార్చి మాసాంతంలో భారత ప్రభుత్వం ప్రకటించింది. ఈ లక్ష్య పరిపూర్తి అంతర్గత భద్రతా రంగంలో ఒక కీలక విజయం. అయితే భౌతిక ఆవరణంలో నక్సలిజం బలహీనపడుతున్నప్పటికీ, దానికి మద్దతుగా పనిచేసే ఒక అంతర్జాతీయ భావజాల నెట్‌వర్క్ ఇంకా చురుకుగా కొనసాగుతూ, కొత్త కథనాల నిర్మాణంతో నక్సలైట్ ఉద్యమాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. యూరప్, ఉత్తర అమెరికా, ఆసియాలోని కొన్ని దేశాలలో ఉన్న సంస్థలు, ప్రచురణలు, కార్యకర్తల సమూహాలు, సిద్ధాంత వేదికలు కలిసి ఒక సమన్వయ వ్యవస్థగా పనిచేస్తున్నాయి. ఇవి ఆదివాసీలు, కార్మికులు, అట్టడుగువర్గాలపై అణచివేతకు పాల్పడే రాజ్యంగా భారతదేశాన్ని చిత్రీకరించే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నాయి. ఆ సంస్థలు, వేదికలు సృష్టిస్తున్న, వెలువరిస్తున్న కథనాలు రాజ్య వ్యవస్థను దోపిడీ యంత్రాంగంగా చూపిస్తూ, సాయుధ పోరాటాన్ని సమర్థించే మావోయిస్టు సిద్ధాంతంతో ముడిపడి ఉన్నాయి. ఆస్ట్రేలియాలోని రెడ్--స్పార్క్, అమెరికాలోని బ్యాన్డ్ థాట్ వంటి కొన్ని అంతర్జాతీయ వేదికలు మావోయిస్టు భావజాలాన్ని బహిరంగంగా ప్రచారం చేస్తున్నాయి. సాయుధ పంథాను సమర్థించే సైద్ధాంతిక పత్రాలతో సహా సీపీఐ (మావోయిస్టు) భావజాలానికి అనుకూలంగా ఉన్న వ్యాసాలు, పుస్తకాలను పునః ప్రచురిస్తున్నాయి. అలాగే, సాయుధ పోరాటాన్ని సమర్థిస్తున్న 'ఇంటర్నేషనల్ కమిటీ టు సపోర్ట్ ది పీపుల్స్ వార్ ఇన్ ఇండియా' నెట్‌వర్క్‌లు అంతర్గత భద్రతకు భారత ప్రభుత్వం చేపడుతున్న చర్యలను తీవ్రంగా విమర్శిస్తూ, సాయుధ ఉద్యమానికి నైతిక మద్దతు సమీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. తీవ్రవాద వ్యతిరేక చర్యలలో భాగంగా భారత ప్రభుత్వం సామూహిక హత్యాకాండకు పాల్పడుతున్నదని అవి ఆరోపిస్తున్నాయి. డిజిటల్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ ప్రచురణలు ఈ కథనాల వ్యాప్తికి సాధనాలు. భౌతికంగా బలహీనపడిన ఉద్యమాలను భావజాల స్థాయిలో నిలబెట్టేందుకు ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. జర్మనీకి చెందిన ణవఎశీశ్రీనివణఅవఅవఅ, అమెరికా/ ఫ్రాన్స్‌కు చెందిన ఎష్ట్రవ =వస ఎవత్ఝశ్రీఎ వంటి భావజాల వేదికలు భారత ప్రభుత్వ అంతర్గత భద్రతా చర్యలను ఒక క్రమ పద్ధతిలో సామ్రాజ్యవాద వ్యతిరేక దృక్కోణంతో పునర్వ్యాఖ్యానిస్తున్నాయి. రెండో స్థాయి కార్మిక, హక్కుల పరిరక్షణ వేదికల ద్వారా ఆ కథనాలకు విశేష ప్రచారం లభిస్తోంది. ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కన్ఫడరేషన్ (ఐటీయూసీ), వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యుఎఫ్‌టీయూ) వంటి అంతర్జాతీయ కార్మిక సంస్థలు భారత కార్మిక సమస్యలపై తరచూ స్పందిస్తుంటాయి. అయితే, భారతదేశంలో వ్యవస్థాగత దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతున్నదనే అభిప్రాయాన్ని అంతర్జాతీయ సమాజంలో కలిగించడమే ఈ నివేదికల లక్ష్యంగా ఉంటోంది. బెల్జియంకు చెందిన ఎఖు ఝఎజూవంఅఖు వంటి సంస్థలు కొన్నిసార్లు దేశీయ నిరసనలను విస్తృత ప్రభుత్వ వ్యతిరేక కథనాలతో అనుసంధానిస్తున్నాయి. నక్సల్స్ అనుకూల అంతర్జాతీయ కథనాల సృష్టిలో విద్యావేత్తల, మేధావి వర్గాల ప్రమేయం ప్రముఖంగా ఉంటోంది. బ్రిటన్‌కు చెందిన అల్పా షా, జర్మనీకి చెందిన కాళికా మెహతా తదితర వ్యాఖ్యాతలు భీమా కోరేగావ్ కేసుల వ్యవహారాలను ప్రస్తావిస్తూ వ్యవస్థాగత అణచివేతపై పలు వాదనలను ముందుకు తెచ్చారు. అటువంటి ఘటనలను ఎంపిక చేసుకుని వాటిని ఒకే దృక్కోణంతో విశ్లేషించడం, వివరించడం మేధా నిష్పాక్షికతను తెలియజేస్తుందా? పైగా ఆ పాక్షిక విపులీకరణలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించడం ద్వారా తిరుగుబాటుదారుల లక్ష్యాలకు అనుగుణమైన చిత్రణకే దోహదం చేస్తోంది. మరీ ముఖ్యంగా, 'ఆపరేషన్ కగార్' పై వ్యతిరేకత ఈ వ్యవస్థలో తరచూ కనిపించే అంశం. బ్రిటన్‌లోని విద్యార్థి సంఘాల నుంచి ఫిలిప్పీన్స్, ఆస్ట్రియాలోని కార్యకర్తల బృందాల వరకు అనేక సంస్థలు ఈ కగార్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాయి. ఇది అంతర్గత భద్రతపై భారత ప్రభుత్వ నిర్ణయాలను అంతర్జాతీయీకరించి రాజకీయ అంశంగా మార్చే ప్రయత్నాలను సూచిస్తుంది. భౌగోళికంగా కూడా ఈ కథనాల వ్యాప్తి విస్తృతంగా ఉన్నది. ఫ్రాన్స్, జర్మనీ నుంచి టర్కీ, బ్రిటన్, అమెరికా దాకా ఈ విధమైన ప్రచార, మద్దతు నెట్‌వర్క్‌లు విస్తరించి ఉన్నాయి. సామ్రాజ్యవాద వ్యతిరేకత, మావోయిస్టు సంఘీభావం పేరిట కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ టర్కీ (మార్క్సిస్ట్-- లెనినిస్ట్) రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మొదలైన విదేశీ రాజకీయ పార్టీలు భారత్ వ్యతిరేక కథనాలకు మద్దతునిస్తున్నాయి. భారత్‌లో మావోయిస్టు సాయుధ పోరాట కార్యకలాపాలకు వాటిల్లిన తీరని నష్టానికి పరిహారంగా ఆ తీవ్రవాద ఉద్యమానికి అంతర్జాతీయంగా సైద్ధాంతిక న్యాయబద్ధత కల్పించడమే ఆ కథనాల వ్యూహాత్మక లక్ష్యం. అభివృద్ధి కార్యకలాపాలను 'కార్పొరేట్ దోపిడీ'గాను, అంతర్గత భద్రతా చర్యలను 'రాజ్యహింస'గాను అవి చిత్రిస్తున్నాయి. దేశీయ వామపక్ష సంఘాలు, విదేశాలలోని భారతీయులతో ముడివడివున్న నెట్‌వర్క్‌లు వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా పునః క్రియాశీలం చేయడమే వాటి సంకల్పం. ఈ వాస్తవాల దృష్ట్యా ఆ కథనాలకు భారత్ ప్రతిస్పందన సంప్రదాయ భద్రతా చట్రాలను దాటి విస్తరించాలి. ఇప్పటికీ లొంగిపోని తీవ్రవాదుల కదలికలపై నిరంతర నిఘా నిర్వహిస్తూ అంతర్జాతీయంగా వ్యాప్తిలో ఉన్న తప్పుడు కథనాలకు వ్యతిరేకంగా సమాచార సమరాన్ని ముమ్మరం చేయాలి. వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి కార్యకలాపాలు సాధిస్తున్న సత్ఫలితాలను అంతర్జాతీయ చర్చా వేదికలపై నివేదించాలి. ప్రజాక్షేత్ర స్థాయిలో మావోయిస్టు హింసాత్మక కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడం ఒక గణనీయమైన విజయం, సందేహం లేదు. అయితే మావోయిస్టుల పోరు వనాల నుంచి వేదికలకు-- సాయుధ పోరాటం నుంచి సమాచార సమరానికి మారింది. ఈ వాస్తవాన్ని గుర్తించి నక్సల్ ముక్త్ భారత్ పూర్వస్థితికి తిరోగమించకుండా సుస్థిరంగా ఉండేందుకు ప్రభుత్వమూ, ప్రజలూ దృఢ సంకల్పం వహించాలి.

# విద్యా వారంలో సాధించిందేమిటి?




రాష్ట్ర ప్రభుత్వం 2026 మార్చి ఆరు నుంచి జూన్ పన్నెండు వరకు 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' అనే తొంభై తొమ్మిది రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టింది. రెండున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన సమీక్ష, భవిష్యత్‌లో చేపట్టవలసిన కార్యాచరణ ఈ ప్రణాళికలో భాగం. ఇందులో విద్యారంగానికి సంబంధించి అనేక విషయాలను ప్రస్తావించారు. బోధన రంగంలో రావలసిన మార్పులు, విద్యార్థుల్లో ప్రోది చేయవలసిన సృజనాత్మకత, ఉపాధి కల్పన, ఇంటర్ డిసిప్లినరీ అధ్యయనం, యూత్ పార్లమెంట్, మోడల్ అసెంబ్లీ నిర్వహణ, అకడమిక్ సమాచారాన్ని డిజిటలైజ్ చేయడం, పేరెంట్స్--టీచర్స్ మీటింగ్స్, మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సంక్షేమం మొదలైన లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించింది. ఈ లక్ష్యాలను పరిపూర్తి చేయడానికి మే 11 నుంచి 17 వరకు ఎడ్యుకేషన్ వీక్‌ను నిర్వహించారు. అయితే మొక్కుబడిగా జరిగే అనేక సభల తీరుకు ఇదేమీ భిన్నంగా లేదు. తెలంగాణ సమాజం అక్షర జ్ఞానాన్ని ఒడిసిపట్టి ఎల్లెడలా విస్తరించాలని ఎంతగానో తపించింది. ఈ నేపథ్యంలో ఇతర సమాజాలకు ఉన్న అనుకూలతలు తెలంగాణ పొందలేకపోయింది. బ్రిటీషాంధ్రకు మద్రాస్ ప్రావిన్సు ఇచ్చిన అవకాశాల వల్ల ఆంగ్ల విద్య, పత్రికల నిర్వహణ, వ్యాపార మెళకువలు, పెట్టుబడిదారీ ఆర్థిక నమూనా, నీటి వనరు కింద రూపుదిద్దుకున్న స్థిరమైన వ్యవసాయం అనుకూలతలు అయ్యాయి. ఆర్థిక, రాజకీయ ముందుచూపు మాత్రమే కాకుండా సాంస్కృతిక వికాసం కూడా ఆంధ్ర ప్రజలలో జరిగింది. ఫలితంగా తెలంగాణ ప్రజలు ఉమ్మడి రాష్ట్రంలో విస్మరణకు గురయ్యారనే సత్యం ఆలస్యంగా బోధపడింది. కనుక అరవయ్యో దశకం చివర్లో ప్రత్యేక తెలంగాణ కావాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. తిరిగి తొంభయ్యో దశకం చివర్లో తెలంగాణ ఏర్పాటు లక్ష్యం ప్రజా ఉద్యమ రూపాన్ని తీసుకున్నది. వందేళ్ల నుంచి తెలంగాణ సమాజం నాణ్యమైన విద్య కోసం ఎదురుచూస్తున్నది. పాలకుల ప్రయోగాలకు కేంద్రంగా ఉండిన ఈ నేల పొందిన దాని కంటే కోల్పోయిందే ఎక్కువ. ప్రజల సామూహిక పోరాటం వల్ల ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సారవంతమైన విద్యను పొందగలమనే సాంత్వనను పాలకులు ఇవ్వలేకపోతున్నారు. ఏలికలు ఒకరి మీద మరొకరు నెపం మోపుకోవడం వల్ల సమాజానికి ఒరిగేది శూన్యం. వివిధ రంగాలలో నాణ్యమైన ఫలితాలు రావాలంటే నైపుణ్యమైన మానవ వనరు ఉండాలనే ఎరుక పాలకులకు ఉంటేనే సమాంతరంగా విద్యను విస్తరించే ఆలోచనలకు పునాది పడుతుంది. దశాబ్ద కాలంలో అనుకున్న ఆకాంక్షలు నెరవేరలేదని ప్రజలు పాలకులను మార్చారు. కనుక కొత్త పాలకులు కొత్త విధానాలపై దృష్టిని కేంద్రీకరించి పనిచేయాలి. తెలంగాణలో వర్తమాన పాలకులు నాణ్యమైన విద్య ద్వారా నైపుణ్యాలను ప్రోది చేయగలమనే అవగాహన ఉన్నట్లుగా కన్పించినా, ఆ లక్ష్యం దిశగా అడుగులు పడకపోతే ఫలితం శూన్యం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు, స్కిల్ యూనివర్సిటీ రూపొందించడం, ఓయూకు వెయ్యి కోట్లు, ఉమెన్స్ యూనివర్సిటీకి 500 కోట్లు, పాలమూరు యూనివర్సిటీ మౌలిక వసతుల కల్పన కోసం నిధుల కేటాయింపు ఈ రెండేళ్లలో జరిగింది. విద్యా రంగం గురించి క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి రావలసిన మార్పుల గురించి నివేదికను రూపొందించడానికి తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేశారు. వారు విస్తృతంగా పర్యటించి పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ఉన్న పరిస్థితుల గురించి క్షేత్ర స్థాయి సమాచారాన్ని సేకరించారు. దాని ఆధారంగా నివేదికను రూపొందించి ప్రభుత్వ పెద్దలకు అందించారు. చాలా మంది విద్యార్థులలో పఠన, లేఖన నైపుణ్యాల కొరతను కమిషన్ గుర్తించింది. నైపుణ్యాలు లేని డిగ్రీలను ఉత్పత్తి చేసే కేంద్రాలుగా విద్యా సంస్థలు ఉంటే సమాజానికి నష్టం. ఏకోపాధ్యాయ పాఠశాలతో విద్యలో అనుకున్న లక్ష్యాలను చేరుకోలేమని కమిషన్ అభిప్రాయపడింది. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాలలో బోధించే వాళ్లు లేనప్పుడు నాణ్యమైన విద్య ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నను కమిషన్ సమాజం ముందు ఉంచింది. ఎనభై శాతం ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులతో ఉన్నత విద్యలో ఏ లక్ష్యాలను చేరుకోగలం? అధ్యాపకుల నియామక ప్రక్రియ జ్ఞానం, నైపుణ్యం ఉన్న వారిని ఎంపిక చేసుకోవడానికి అనుకూలంగా లేనప్పుడు మనం పొందే ఫలితాలు కూడా నాసిరకంగానే ఉంటాయి. ఎంపికలో, పదోన్నతులు కల్పించడంలో శాస్త్రీయ, హేతుబద్ధ దృష్టి ఉండాలి. అప్పుడే అనుకున్న విద్యా లక్ష్యాలను చేరుకోగలం. ఇవన్నీ సమకూరాలంటే ప్రభుత్వానికి విద్యారంగం ప్రథమ ప్రాధాన్యంలో ఉండాలి. అలాగే బడ్జెట్ కేటాయింపుల్లో ఉదాసీన తత్వం ఉండకూడదు. గంభీర ప్రకటనలతో మార్పు రాదు, ఆచరణాత్మకతకు పూనుకోవాలి. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు వేగంగా మౌలిక వసతుల కల్పన మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలి. బోధనకు సరిపడే ఉపాధ్యాయులను, అధ్యాపకులను నియమించాలి. విద్యాలయాల నిర్వహణకు కావలసిన నిధులను కేటాయించాలి. వృత్తి నిబద్ధతలో తలెత్తుతున్న పరిమితులను అధిగమించాలంటే పటిష్ఠమైన, చిత్తశుద్ధి కలిగిన పర్యవేక్షణ యంత్రాంగాన్ని నియమించాలి. తెలంగాణకు ఓయూ కేంద్ర బిందువు. సరాసరి రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి ఒక విద్యార్థి ఇక్కడ చదువుతుంటారు. కనుక దీనికి కేటాయించే నిధులు తెలంగాణ అభివృద్ధిలో భాగమని పాలకులు భావించాలి. ఓయూ అభివృద్ధికి వెయ్యి కోట్లు కేటాయించి ఆరు నెలలు అవుతోంది. ఇప్పటివరకు ఆ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఇక్కడ ఖాళీగా ఉన్న వెయ్యి ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మీనమేషాలు లెక్కిస్తే నాణ్యమైన విద్య అందని ద్రాక్ష అవుతుంది. రెండేళ్ల నుంచి యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డు నత్తనడకలో ఉంది. ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రి కూడా కావడం వల్ల ఆయన చొరవ చూపాలి. లక్షలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన, అందిస్తున్న గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. విస్మరణకు గురైన వర్గాల పిల్లలు చదువుకునే సంస్థలు ప్రభుత్వ విస్మరణకు గురికాకూడదనే ఎరుక ఏలికకు ఉండాలి. ఎడ్యుకేషన్ వీక్ నిర్దేశించుకున్న లక్ష్యాలు సాకారం కావాలంటే సభల కంటే చిత్తశుద్ధితో కూడిన కార్యాచరణకు ప్రభుత్వం పూనుకోవడానికి తెలంగాణ పౌరసమాజం జోక్యం విధిగా ఉండాలి.

# అందుకే తెలంగాణపై కుట్రలు



మరొక్కసారి 1953-56 నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయి. అప్పటికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి రెండున్నరేండ్లు పూర్తయ్యాయి. తమకంటూ ఒక రాజధానిని ఏర్పాటు చేసుకోలేని ఆ ప్రాంత నాయకత్వం ఎలా బతకాలా అని అల్లాడిపోయింది. రెండున్నరేండ్ల ముందు వరకు మద్రాసు ప్రెసిడెన్సీలో భాగంగా అక్కడి ఆదాయంతో ఇక్కడి ఆదాయాన్ని కలుపుకొని నెట్టుకొచ్చారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత సొంతంగా పరిపాలించుకోవడం చేతకాలేదో, లేక మరే కారణమో తెలియదు కానీ.. రాజధానిని నిర్మించుకోకుండా మద్రాసులో కొన్ని కార్యాలయాలను ఉంచుకొని, కర్నూల్‌లో కొన్ని గుడారాలలో కార్యాలయాలతో కాలం వెల్లదీశారు. సరిగ్గా ఇప్పుడు అదే ఆంధ్ర రాష్ట్రం మరోసారి ఆంధ్రప్రదేశ్ పేరుతో ప్రత్యేకంగా ఏర్పడి పుష్కర కాలం గడిచినా నాటి పరిస్థితులనే ఎదుర్కొంటున్నది. 1956కు ముందు సొంతరాష్ట్రంగా, సొంత ఆదాయం, మిగులు బడ్జెట్‌తో విలసిల్లిన తెలంగాణ.. ఇప్పుడు నిరంతర పోరాటం చేసి సంకెళ్లు తెంచుకొని మరోసారి తన కాళ్ల మీద తాను నిలబడటానికి ప్రయత్నాలు చేస్తున్నది. ఏపీకి మాత్రం మళ్లీ అవే రోజులను ప్రతిబింబిస్తున్నది. అప్పుడు రెండున్నరేండ్లు.. ఇప్పుడు పన్నెండేండ్లు. రాజధానిని సంపూర్ణంగా ఏర్పాటు చేసుకోలేదు. అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్తూనే ఉన్నారు. సచివాలయం, వివిధ శాఖల కార్యాలయాలు, అసెంబ్లీలు అన్నీ తాత్కాలికమేనని అంటున్నారు (కర్నూలు గుడారాల మాదిరిగా). ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు పన్నెండేండ్ల తర్వాత కూడా తెలంగాణలోనే నివాసముంటున్నారు. నాడు మద్రాసులో ఎట్లా ఉండేవారో.. ఇప్పుడూ అట్లాగే కదలకుండా మఠం వేసుకొని ఉండిపోయారు. అప్పుడు ఒకరి తర్వాత ఒకరు విశాలాంధ్ర పాట అందుకున్నారు.. రాగాలు పోయారు. నాడు 'హైదరాబాద్‌తో మనం వెళ్లి కలిస్తే.. మన సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. దీన్ని సాధించే మార్గాలను అన్వేషించాలి' అంటూ టంగుటూరి ప్రకాశం పంతులు మాట్లాడారు. 'మనకు రాజధానికి కావాల్సిన వనరులున్న నగరం ఒక్కటి కూడా లేదు.. గత రెండు సంవత్సరాలలో మనం చాలా సమస్యలు ఎదుర్కొన్నాం. ఫజల్ అలీ కమిషన్ మాట విని మరో ఐదేండ్లు ఆగితే.. మనం తీవ్రమైన సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కర్నూలు అసెంబ్లీలో నీలం సంజీవరెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పుడు కూడా మళ్లీ సరిగ్గా అవే తరహా స్వరాలు మొదలయ్యాయి. ఈసారి జాతీయ వాదం ముసుగులో తెలంగాణ అస్తిత్వంపై దాడి మొదలైంది. ఈ రకంగా మళ్లీ ఆంధ్ర స్వరాలు మరొక్కసారి తెలంగాణ గడ్డపై రెచ్చిపోతున్నాయంటేనే దాని వెనుక లోతైన కుట్ర వాసన గుప్పుమంటున్నది. తమ రాష్ట్రాన్ని తాము అభివృద్ధి చేసుకోలేక, మళ్లీ తెలంగాణను లేదా హైదరాబాద్‌ను లాక్కోవడానికి పన్నుతున్న పన్నాగాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజున వలస పక్షి ఒకటి వచ్చి కావు కావుమని అరచిపోయింది. అంతకుముందు పది రోజులుగా తెలంగాణలో ఓ సీనియర్ జర్నలిస్ట్ చేసిన ఒక వ్యాఖ్యను పట్టుకొని మొత్తం తెలంగాణ వైపు రాజకీయాన్ని అనూహ్యంగా తిప్పేశారు. తెలంగాణ అస్తిత్వంపై విరుచుకుపడ్డారు. తెలంగాణను వ్యతిరేకించిన రోశయ్య, తెలంగాణకు ద్రోహం చేసిన ఎన్టీఆర్ లాంటి నేతల విగ్రహాలను స్థాపించడం ద్వారా మళ్లీ తెలంగాణ గాయాలను రేపుతున్నారు. అదేమని ప్రశ్నించగానే తెలుగుజాతి పాట మళ్లీ మొదలు పెడుతున్నారు. తెలంగాణేతర నాయకత్వానికి ఒక విచిత్రమైన లక్షణం ఉన్నట్టు కనిపిస్తుంది. మొదట్నుంచీ కూడా అక్కడి నాయకత్వ పోకడను గమనిస్తే అది సులువుగానే అర్థమవుతుంది. ఆ నాయకులు ఒక రకమైన సూపర్ సుపీరియర్ కాంప్లెక్సిటీతో ఉంటారు. సొంతంగా తమను తాము పరిపాలించుకోవడం చేతనైనట్టు కనిపించదు. ఆనాడైనా, ఈనాడైనా జాగ్రత్తగా గమనిస్తే వాళ్లు విఫల నేతలని మనకు అర్థమవుతుంది. తమ ప్రాంతంలో అభివృద్ధి ఎందుకు చేసుకోలేరో.. లేక చేతకాదో అర్థం కాదు. నాడు మద్రాసులో పెట్టుబడి పెట్టి, మద్రాసును మేమే అభివృద్ధి చేశామన్నారు. తర్వాత హైదరాబాద్ కలిస్తే చాలు మొర్రో అని వచ్చి కలిశారు. తీరా కలిశాక హైదరాబాద్ మా దయాదాక్షిణ్యాలపై బతుకుతుంది.. మేం వచ్చి పెట్టుబడులు పెడితేనే తెలంగాణ బతుకుతున్నారు. ఈ అనేవాళ్లే.. తమ సొంత ప్రాంతా ల్లో మాత్రం ఎందుకు ఇవే పెట్టుబడులు పెట్టరు? తమ ప్రాంతంలో సొంతంగా రెండు భవనాలు కట్టుకొని పరిపాలను ఎందుకు చేసుకోరు? తెలంగాణ రావడానికి అడ్డం, నిలువు పడుకున్న నాయకుడు.. రాష్ట్రం వచ్చిన నాటి నుంచి కూడా తెలంగాణను విఫలం చేయడానికి కుట్రలు పన్నాడు. ప్రభుత్వాన్ని కూల్చడానికి పెద్ద ఎత్తున డబ్బులు కుమ్మరించాడు. విద్యుత్తు రాకుండా అడ్డుకున్నాడు. ఢిల్లీ పార్టీతో కుమ్మక్కై సైలెంట్‌గా సీలేరు కొట్టేశాడు. ఏడు మండలాలు ఎత్తుకుపోయాడు. ఇవన్నీ తీసుకొనిపోయి ఏదైనా తన ప్రాంతం అభివృద్ధి కోసం పనిచేశాడా అంటే అదీ లేదు. హైదరాబాద్ చూరు పట్టుకొని వేళ్లాడుతూ.. అవకాశం వచ్చినప్పుడల్లా తెలంగాణపై విషం చిమ్ముతూనే ఉన్నడు. రాష్ట్ర విభజనను ఉద్దేశించి 'తల్లిని చంపి బిడ్డను వేరు చేశారు' అని ఓ పెద్దమనిషి అన్నాడు. ఇంకొ నాయకుడు దేశ విభజనతో పోల్చాడు. మరో నాయకుడు వచ్చి మీ అయ్య జాగీరా అన్నాడు. వీటన్నింటి వెనుకా కచ్చితంగా కుట్ర ఉన్నది. తెలంగాణను, హైదరాబాద్‌ను తిరిగి లాక్కొనే బలమైన దురుద్దేశం ఉన్నట్టు అనిపిస్తున్నది. ఆంధ్రుల విగ్రహాలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం తెలంగాణపై సాంస్కృతిక ఆధిపత్యానికి మరోసారి కుట్ర జరుగుతుందనడానికి నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ స్వీయ పాలనలో విఫలం కావడంతో అక్కడి నేతలు తిరిగి హైదరాబాద్ వైపు చూడటం మొదలైంది. ఏపీ పాలకులు తెలంగాణలోనే నివాసం ఉండటం, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలు.. తూలనాడే మాటల వెనుక తీవ్రమైన కుట్రకోణాన్ని పసిగట్టకపోతే.. మరోసారి తెలంగాణను కోల్పోయే ప్రమాదమున్నది. ఎందుకంటే, ఏపీలో అధికారంలో ఉన్న పార్టీ సభ్యుడే మరో జెండా పట్టుకొని తెలంగాణలో ముఖ్యనేతగా ఉన్నాడు. తెలంగాణ అంటే పడని పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నది. ఈ క్రమంలో ఎలాంటి దుస్సాహసానికైనా ఒడిగట్టే ప్రమాదం ఉన్నది. దీన్ని తెలంగాణ ప్రజలంతా ఒక్కటిగా అడ్డుకోవడమే తక్షణ కర్తవ్యం

## బిజినెస్

### దిగివస్తున్న బంగారం ధర.. వరుసగా మూడో రోజూ తగ్గుముఖం..!



దేశంలో బంగారం ధరలు  వరుసగా మూడో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలకు తోడు దేశీయంగా డిమాండ్ మందగించడంతో పసిడి ధరలు దిగివస్తున్నాయి. జూన్ 7 నాటి ట్రేడింగ్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సుమారు రూ.300 తగ్గి.. రూ.1,52,730 వద్దకు చేరింది. అదేవిధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. నగరంలో కిలో వెండి ధర రూ.2.7 లక్షలుగా నమోదైంది. విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశంలోని ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే.. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.1,54,910గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,000గా ఉంది. ముంబైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,730 వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,910గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,150 వద్ద కొనసాగుతోంది. శనివారం భారత మార్కెట్లో మేలిమి బంగారం సగటు ధర రికార్డు స్థాయిలో రూ.3,000 మేర తగ్గగా.. వెండి ధరలోనూ రూ.10 వేల మేర తగ్గుదల నమోదైంది.

### కస్టమర్ల కోసం టీవీఎస్  కొత్త కాన్సెప్ట్!



భారతదేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ అయిన టీవీఎస్ మోటార్ కంపెనీ 'టీవీఎస్ ప్యాడాక్' అనే కొత్త ప్రీమియం రిటైల్ నెట్‌వర్క్‌ను ప్రారంభించింది. ప్రీమియం మోటార్‌సైకిల్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కంపెనీ దీనిని స్టార్ట్ చేసింది. టీవీఎస్ ప్యాడాక్ ద్వారా వినియోగదారులు సాధారణ షోరూమ్ కంటే మంచి ఎక్స్‌పీరియన్స్ పొందవచ్చు. ఈ ప్రీమియం అవుట్‌లెట్లను లండన్‌కు చెందిన చెక్‌ల్యాండ్ కిండ్లీసైడ్స్ సంస్థ రూపొందించింది. ఇందులో కొత్త ప్రీమియం బైకుల ప్రదర్శన ఉంటుంది. అంతే కాకుండా.. వినియోగదారులకు ప్రత్యేక సలహాలు ఇచ్చే కన్సల్టేషన్ జోన్లు, బ్రాండ్‌కు సంబంధించిన మెర్చండైజ్ వస్తువులు, సర్వీస్ సదుపాయాలు అన్నీ అందుబాటులో ఉంటాయి. అయితే.. తొలి టీవీఎస్ ప్యాడాక్ అవుట్‌లెట్లు 2027 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో ప్రారంభమవుతాయని కంపెనీ వెల్లడించింది. ఆ తరువాత దశలవారీగా వీటిని దేశం మొత్తం విస్తరించే అవకాశం ఉంది.

# కొత్త కారు కొనాలనే వారికి గుడ్‌న్యూస్.. భారీ డిస్కౌంట్లు ప్రకటించిన కంపెనీలు!




**న్యూఢిల్లీ :** కొత్త కార్లను కొనుగోలు చేయాలనుకుంటున్నారా అయితే ఇది మీకు శుభవార్త. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజ సంస్థలు ఒకేసారి భారీగా రాయితీని ఇస్తున్నట్లు ప్రకటించాయి. మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్‌లు ఏకంగా తమ మాడళ్లపై రూ.2.15 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు వెల్లడించాయి. ఈ ఆఫర్లు ప్రస్తుత నెలకు మాత్రమే వర్తించనున్నాయని, వీటిని నగదు డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్, స్క్రాపింగ్ ఇన్సెంటివ్స్, లాయల్టీ రివార్డ్, కార్పొరేట్ ప్రయోజనాలు కలుపుకొని ఎంపిక చేసిన మాడళ్లపై రూ.2 లక్షల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపాయి.

**హ్యుందాయ్..**

హ్యుందాయ్ మోటర్స్ ఎంపిక చేసిన మాడళ్లపై లక్ష రూపాయల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. క్రెటా ఎస్‌యూవీని కొనుగోలు చేసిన వారికి లక్ష రూపాయల వరకు డిస్కౌంట్ ఇస్తున్న సంస్థ..వెర్నాపై రూ.95 వేలు, అప్‌డేటెడ్ మాడల్‌పై రూ.55 వేలు, క్రెటా ఎలక్ట్రిక్ మాడల్‌పై రూ.85 వేల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని ఆటోకార్ ఇండియా తాజాగా వెల్లడించింది. వీటితోపాటు గ్రాండ్ ఐ10 నియోస్‌పై రూ.78 వేలు, అల్కాజర్‌పై రూ.75 వేలు, ఐ20, ఐ20 ఎన్ లైన్ మాడల్‌పై రూ.63 వేలు, ఎక్సటర్‌పై రూ.43 వేల డిస్కౌంట్, ఔరా మాడల్‌పై రూ.25 వేలు, వెన్యూపై రూ.5 ప్రయోజనాలు కల్పిస్తున్నది.

**టాటా మోటర్స్...**

పలు ప్యాసింజర్ వాహనాలపై రూ.55 వేల వరకు రాయితీ ఇస్తున్నట్లు టాటా మోటర్స్ ప్రకటించింది. ఈ ఆఫర్లు 2026లో విడుదలైన ఎస్‌యూవీలు, పంచ్, టియాగో మాడళ్లు ఉన్నాయి. వీటిలో నెక్సాన్‌పై రూ.55 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్న సంస్థ..కర్వ్‌పై రూ.55 వేలు, హారియర్, సఫారీ ఎస్‌యూవీపై రూ.45 వేల వరకు, అల్ట్రోజ్ రూ.40 వేల వరకు, టియాగోపై రూ.35 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది.

**మారుతి కార్లపై**

మారుతి సుజుకీ కూడా రాయితీలను ప్రకటించింది. ఇన్విక్టో ఎంపీవీ పై రూ.2.15 లక్షల వరకు రాయితీ ఇస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. దీంతోపాటు గ్రాండ్ విటారాపై రూ.1.35 లక్షల వరకు, ఇగ్నిస్‌పై రూ.45 వేలు, బాలెనోపై రూ.40 వేలు, ఎక్స్‌ఎల్‌ఆర్‌పై రూ.45 వేలు, జిమ్నీపై రూ.45 వేలు, ఫ్రాంక్స్‌పై రూ.25 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. వీటిలో ఎక్స్ఛేంజ్ బోనస్, లాయల్టీ రివార్డులు, కార్పొరేట్ డిస్కౌంట్లు ఇస్తున్నది.

# ఐటీ రిటర్నుల ఫైలింగ్‌కు వేళాయే..




ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నుల ఫైలింగ్ సీజన్ ప్రారంభమైంది. ఉద్యోగులు, ఇండివిడ్యువల్స్.. ఐటీఆర్-1 (సహజ్) ద్వారా, ఆడిట్ అవసరం లేని వృత్తి నిపుణులు, చిన్న చిన్న వ్యాపారాలు ఉన్న వ్యక్తులు ఐటీఆర్-4 (సుగమ్) తో ఆదాయ పన్ను శాఖ 'ఈ ఫైలింగ్' పోర్టల్ ద్వారా తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేయాలి. అసెస్‌మెంట్ ఇయర్ (ఏవై) 2026-27కి సంబంధించి పన్ను మినహాయింపు పరిమితులు, పాన్‌తో ముడిపడి ఉన్న లావాదేవీలు, ట్యాక్స్ డిడక్షన్లు, టీడీఎస్ పరిమితులు, పెనాల్టీల రూల్స్‌లో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. తమ ఐటీ రిటర్నులు దాఖలు చేసే ముందే ఉద్యోగులు, వ్యాపారులు, సీనియర్ సిటిజన్లు, మదుపరులు ప్రధానంగా వచ్చిన మార్పులను అర్థం చేసుకోవాలి. లేకపోతే అనేక సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఈ కింది మార్పులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాత ట్యాక్స్ విధానంలో తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేసే వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్ (ఏఓపీలు), బాడీ ఆఫ్ ఇండివిడ్యువల్స్ (బీఓఐ)ల వార్షికాదాయంలో రూ.2.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

60 నుంచి 80 ఏళ్ల మధ్య వయసు ఉన్న రెసిడెంట్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.3 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు లభిస్తుంది.

80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.5 లక్షల వరకు పన్ను మినహాయింపు

అదే కొత్త పన్ను విధానంలో రిటర్నులు ఫైల్ చేస్తే సెక్షన్ 115 బీఏసీ కింద రూ.4 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

స్టాండర్డ్ డిడక్షన్

ఉద్యోగులు, పెన్షనర్లకు పాత పన్ను విధానంలో అయితే రూ.50,000 వరకు, కొత్త పన్ను విధానంలో రూ.75,000 వరకు స్టాండర్డ్ డిడక్షన్ లభిస్తుంది. ఉద్యోగులు కొత్త ట్యాక్స్ విధానానికి మారడాన్ని ప్రోత్సహించేందుకు ఆ విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను ఎక్కువగా అనుమతించారు.

సెక్షన్ 80సీ కింద ఈ కింది పెట్టుబడులు, చెల్లింపులకు చేసే రూ.1.5 లక్షల వరకు మినహాయింపు ఇస్తారు.

పీపీఎఫ్, ఈఎల్‌ఎస్‌ఎస్ పెట్టుబడులు

ఎల్ఐసీ ప్రీమియం చెల్లింపులు

పిల్లల ట్యూషన్ ఫీజులు, గృహ రుణ అసలు చెల్లింపులు

'పాన్' ఎప్పుడు తప్పనిసరి?

బ్లాక్‌మనీకి చెక్ పెట్టేందుకు అధిక విలువ (హైవాల్యూ) కలిగిన లావాదేవీలకు 'పాన్' నంబర్ కోట్ చేయడాన్ని తప్పనిసరి చేశారు.

రూ.10 లక్షలకు మించిన ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లు

రూ.50,000 పైబడిన హోటల్, రెస్టారెంట్ల బిల్లులు

రోజువారీ నగదు డిపాజిట్లు రూ.50,000 మించితే

రూ.2 లక్షలకు మించిన వస్తు, సేవల కొనుగోళ్లు

రూ.2 లక్షలకు మించిన విదేశీ ప్రయాణ ఖర్చులు

# హ్యాట్రిక్‌తో చెలరేగిన షమీ.. మరోసారి సెలెక్టర్లకు సవాల్



భారత క్రికెట్‌లో గత కొంతకాలంగా తీవ్ర అన్యాయానికి గురవుతున్న ఆటగాడు ఎవరైనా ఉన్నారా అంటే, అది మహ్మద్ షమీయే అని చెప్పాలి. ఎందుకంటే ఇతగాడు ఫార్మాట్లకతీతంగా ఎంత అద్భుతంగా రాణించినా, జాతీయ జట్టులోకి తిరిగి రాలేకపోతున్నాడు. హర్షిత్ రాణా లాంటి బౌలర్ ఏమీ సాధించకపోయినా, ప్రతిసారి జట్టులో దర్శనమిస్తున్న వేల, షమీకి జరుగుతున్న అన్యాయంపై కొందరు తీవ్రస్థాయిలో గళమెత్తుతున్నారు. హర్షిత్‌కు ఉన్న అర్హతలేంటి, షమీకి లేనివేంటి అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై బీసీసీఐని, సెలెక్టర్లను, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను నిలదీస్తున్నారు. తాజాగా ఐర్లాండ్, ఇంగ్లండ్ టీ20 సిరీస్‌లతో పాటు ఆసియా క్రీడలకు భారత జట్టును ప్రకటించగా.. షమీకి మరోసారి మొండిచెయ్యే ఎదురైంది. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026లో అద్భుత ప్రదర్శనలు చేసినా, సెలెక్టర్లు షమీని పరిగణలోకి తీసుకోలేదు. తాను లేని భారత జట్లను ప్రకటించిన గంటల వ్యవధిలోనే షమీ హ్యాట్రిక్ వికెట్లు తీసి సెలెక్టర్లకు సవాల్ విసిరాడు. బెంగాల్ టీ20 లీగ్ 2026లో భాగంగా నిన్న జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్‌ను సాధించాడు. ఈ టోర్నీలో సిలిగురి స్ట్రయికర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న షమీ.. రార్ టైగర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో వరుస మూడు బంతుల్లో మూడు వికెట్లు తీశాడు. మొదటగా తన ఐపీఎల్ సహచరుడు షాబాజ్ అహ్మద్‌ను ఔట్ చేసిన షమీ.. ఆ తర్వాతి రెండు బంతుల్లో రోహిత్ కుమార్, దీపాంజన్ ముఖర్జీ వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా నాలుగు ఓవర్లలో 27 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీశాడు. షమీ (4/27)తో పాటు కరణ్ లాల్ (3/36) అద్భుత బౌలింగ్ చేయడంతో రార్ టైగర్స్‌పై సిలిగురి స్ట్రయికర్స్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన స్ట్రయికర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేయగా.. ఛేదనలో షమీ, కరణ్ లాల్ ధాటికి తడబడిన రార్ టైగర్స్ 9 వికెట్లు కోల్పోయి 184 పరుగులకే పరిమితమైంది.

# సూర్యకుమార్ యాదవ్ రిటైర్మెంట్!?

భారత క్రికెట్‌లో కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ప్రస్థానం ముగిసింది. టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతల నుంచి సూర్యకుమార్‌ను బీసీసీఐ సెలక్షన్ కమిటీ తప్పించింది. అతడి స్థానంలో మరో ముంబై ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించారు. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా క్రీడలకు ప్రకటించిన భారత జట్లలో సూర్యకుమార్‌కు కనీసం ఆటగాడిగా కూడా చోటు దక్కించుకోలేకపోయాడు. పేలవ ఫామ్ కారణంగానే సెలక్టర్లు ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత్‌కు ఆసియాకప్, టీ20 ప్రపంచకప్‌ను అందించినప్పటికి అతడి ఫామ్ మాత్రం దారుణంగా పడిపోయింది. ఐపీఎల్-2026లోనూ సూర్య రాణించలేకపోయాడు. ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన సూర్యకుమార్ 13 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 270 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ కారణాలతో అతడిని జట్టు నుంచి తప్పించారు.

**సూర్య రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?**

అయితే సూర్యకుమార్‌పై వేటు పడిన కొద్దిసేపటికే అతడికి సంబంధించి ఒక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. "భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో దక్కిన గొప్ప గౌరవం. విమర్శలు, ఆన్‌లైన్ ట్రోలింగ్ వల్ల తీవ్ర నిరాశకు గురయ్యాను. అందుకే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నాను" అంటూ సూర్యకుమార్ పేరుతో ఉన్న ఒక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా స్క్రీన్‌షాట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే అది ఫేక్ పోస్ట్ అని తేలింది. ఏబఅతీమ్కుశ్రీబింఎఎం అనే ఒక ఫేక్ అకౌంట్ నుంచి ఎవరో ఆకతాయి చేసిన పోస్ట్ అది. అంతే తప్ప స్కై నుంచి కానీ బీసీసీఐ నుంచి కానీ అతడి రిటైర్మెంట్‌కు



సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సూర్య ప్రస్తుతం ముంబై టీ20 లీగ్‌లో ఆడుతున్నాడు.

## స్పోర్ట్స్

### తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన టీమిండియా



**హైదరాబాద్ :** న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో(వర్ ఎఫ్ఎష్ట్ర) శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ సాధించిన శతకాలతో టీమిండియా భారీ స్కోర్ చేసింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ (177 బంతుల్లో 126, 15ఫోర్లు, 1సిక్స్), కేఎల్ రాహుల్(100), సెంచరీలు సాధించగామూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన సాయి సుదర్శన్ (81), రిషబ్ పంత్ (81), వాషింగ్టన్ సుందర్(52) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు.హైదరాబాద్ వార్తలు అఫ్గానిస్థాన్ బౌలర్లలో సలీమ్ సాఫి 6 వికెట్లతో చెలరేగాడు. రెహమాన్ షరీఫీ, హష్మతుల్లా షాహిదీ తలొక వికెట్ పడగొట్టారు. కాగా, బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై లభించిన అవకాశాన్ని యశస్వి జైస్వాల్సద్వినియోగం చేసుకోలేకపోయాడు.సఫీ బౌలింగ్‌లో (24) పరుగులకే వెనుదిరిగాడు.



# చిరంజీవి-బాబీ మూవీలో కన్నడ బ్యూటీ రచితా రామ్!

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మెగా158' సినిమా గురించి ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం మొదట మలయాళ బ్యూటీ హనీ రోజ్‌ను అనుకున్నారు. అయితే డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుని, అడ్వాన్స్ కూడా వెనక్కి ఇచ్చేసిందని ఇండస్ట్రీ టాక్. ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం కన్నడ స్టార్ హీరోయిన్ రచితా రామ్‌ను మేకర్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. గతంలో 'సూపర్ మచ్చి' చిత్రంలో నటించిన రచితకు తెలుగులో ఇది రెండో సినిమా. కూలీ సినిమాతో రచితకు మంచి గుర్తింపు రాగా.. ఈ సినిమా మరింత ప్లస్ కాబోతుందని సమాచారం. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో వస్తున్న ఈ చిత్రంలో చిరు కూతురిగా మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ నటిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ తమిళనాడులోని పొల్లాచ్చి పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది





# త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా?.. నెట్టింట వైరల్‌గా మారిన 'మంగళసూత్రం' ఫొటో!

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఉండే 'మిన్ను' (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు. దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా? పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ? అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యుండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యుండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు.

# షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు.. 'నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ' బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 'మున్నాభాయ్ ఎంబీబీఎస్' చిత్రంతో పాటు 'సిటీ ఆఫ్ డ్రీమ్స్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి

# 'బిగ్‌బాస్' ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 10వ సీజన్ వచ్చేస్తోంది




'బిగ్‌బాస్' అభిమానులకు గుడ్ న్యూస్. బిగ్‌బాస్ 10వ సీజన్ రాబోతుంది. ఇప్పటికే 9 సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఈ బిగ్ రియాల్టీ షో.. త్వరలోనే 10వ సీజన్‌తో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ వీడియోని విడుదల చేశారు నిర్వాహకులు. 10వ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జుననే హోస్ట్‌గా వ్యవహరించబోతున్నాడు. 'బిగ్‌బాస్.. ఎన్నో యుద్ధాలు గెలుచుకున్న రాజ్యం మాత్రమే కాదు, ఎంతోమంది హృదయాలు గెలుచుకున్న మహా సామ్రాజ్యం'అంటూ నాగార్జున చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తో స్పెషల్ వీడియో ప్రారంభం అవుతుంది. బిగ్‌బాస్‌పై రూపొందించిన ఓ ప్రత్యేక పాటతో వీడియో ఆద్యంతం అలరించేలా సాగుతుంది. చెదరని ప్రస్థానం..తరగని అభిమానం బిగ్‌బాస్ సొంతం. ఈ ప్రస్థానం ఇంకో కొత్త చాప్టర్‌కి సాక్ష్యం కాబోతుంది. ఈ సారి మీరు చూడబోయేది బిగ్‌బాస్ దశావతారం' అంటూ సీజన్ 10పై ఆసక్తిని పెంచేశాడు నాగార్జున. ఇక ప్రతి సీజన్ ఏదో ఒక క్యాప్షన్‌తో వచ్చే బిగ్‌బాస్.. ఈ సారి కూడా 'ఆటలో సవాలు కాదు.. ఆటే సవాలు' అనే క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే షో ఎప్పుడు ప్రారంభం అవుతుంది? కంటెస్టెంట్స్ ఎవరనే విషయాలను మాత్రం ప్రకటించలేదు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com